జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 286 | హైదరాబాద్, ఆగష్టు 06 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## మాతృ దేశాన్ని మరవద్దు: సీజేఐ



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:మాతృ మూర్తి, మాతృ భాష, మాతృ దేశాన్ని మరవద్దని సీజేఐ ఎన్వీ రమణ తెలిపారు. ఇవాళ ఉస్మానియా యూనివర్సిటీ 82వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి సీజేఐ ఎన్వీ రమణ, గవర్నర్ తమిళి సై ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. అనంతరం గవర్నర్ తమిళిసై సీజేఐ ఎన్వీ రమణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీజేఐ ఎన్వీ రమణ మాట్లాడుతూ.. ఠాగూర్, నెహ్రూ, అంబేద్కర్ వంటి ఎందరో గొప్ప నేతలు డాక్టరేట్ పొందిన ఓయూ నుంచి తాను డాక్టరేట్ అందుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, సీఎం కేసీఆర్ కూడా ఉస్మానియా ప్రొడక్టులేనన్నారు. తాను ఓయూ లా కాలేజీలో చేరాలనుకున్నానని, అయితే తనకు ఆ అవకాశం దక్కలేదని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఎంతో చైతన్యవంతమైన విద్యా కేంద్రమన్నారు. మూలాలు మర్చి పోతే చరిత్ర, జాతి క్షమించదన్నారు. తెలంగాణపై దాశరథి, కాళోజీల కవిత చదివిన ఎన్వీ రమణ.. విద్యార్థులు తమ జీవితాల్లో పైకి రావాలి ఆకాంక్షించారు. చివరగా తమిళంలో గవర్నర్ కు రొంబ థాంక్స్ అంటూ సీజేఐ ఎన్వీ రమణ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గవర్నర్ తమిళి సై మాట్లాడుతూ.. ఓయూ కాన్వకేషన్ లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. విజయానికి షార్ట్ కట్స్ లేవని, హార్డ్ వర్క్ మాత్రమే సక్సెస్ కు సీక్రెట్ అని తెలిపారు. రాత్రిళ్ళు ఏ టైం వరకు చదివినా.. ఉదయం మాత్రం త్వరగా మేలుకోవాలన్నారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని విద్యార్థులకు సలహానిచ్చారు. సాధారణంగా ఉంటూనే అసాధారణ విజయాలు సాధించాలని కోరారు. ఇప్పుడున్న స్థితిలో 5 నిమిషాలు కూడా సెల్ ఫోన్ ను పక్కన పెట్టే పరిస్థితి లేదన్న గవర్నర్... అమ్మ నాన్నలు, గురువులను మరిచి ప్రతిదానికి గూగుల్ లో వెతుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు పెద్ద లక్ష్యాలను పెట్టుకోవాలని, అందకోసం గట్టిగా కష్టపడాలని సూచించారు. చివరగా గురుజాడ కవిత్వంతో గవర్నర్ తన ప్రసంగం ముగించారు.

## పొలిటికల్ పొత్తులపై కేటీఆర్ క్లారిటీ



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మరోసారి ఆస్క్ కేటీఆర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ట్విట్టర్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు సూటిగా ఆన్సర్స్ ఇచ్చారు. "ఆస్క్ కేటీఆర్" కార్యక్రమం దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. అయితే 2023లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ లేదా టీడీపీతో టీఆర్ఎస్ పొత్తు ఉండబోతుందా? అని కేటీఆర్‌ను ఓ వ్యక్తి అడిగారు. దీనికి కేటీఆర్ బదులిస్తూ.. తెలంగాణ ప్రజలతోనే మా పొత్తు ఉంటుందని సమాధానం ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో మన ప్రత్యర్థిగా ఏ జాతీయ పార్టీతో పోరాడాలి? రెండు జాతీయ పార్టీలతో ఒకేసారి యుద్ధం సాధ్యమేనా? మన ప్రధాన ప్రత్యర్థిగా ఎవర్నీ చూడాలి? అని మరో నెటిజన్ ప్రశ్నించాడు. కేటీఆర్ స్పందిస్తూ.. జాతీయ పార్టీలే ఎందుకు? పోటీలో చాలామంది ఉన్నారు కదా అని బదులిచ్చారు. మునుగోడు ఉప ఎన్నిక టీఆర్ఎస్ పార్టీకి సవాల్ అని అనుకోవచ్చా సార్ అని ఒకరు అడగ్గా.. తనకు తెలిసినంతవరకు మునుగోడు అంశం కేవలం మరో ఉపఎన్నిక మాత్రమే అని, దాంతో ఏం మారుతుందని కేటీఆర్? ప్రశ్నించారు. ఎలాంటి రాజకీయ బలం లేకుండా రాజకీయాల్లోకి రావాలనుకుంటున్న యువతకు మీరు ఏం చెప్తారు? అని ఓ నెటిజన్ అడగ్గా.. కేటీఆర్ స్పందిస్తూ.. ఎలాంటి రాజకీయ బలం లేని వారు చాలా మంది ఉన్నారు. మన ముఖ్యమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యేల్లో చాలా మంది రాజకీయ బలం లేకుండానే ఎదిగారు కదా అని స్పష్టం చేశారు. కేటీఆర్ సార్.. మీ నాయకత్వం, మీ నైపుణ్యం కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తాయి. ఇది చాలా మందికి స్ఫూర్తినిస్తుంది. అదే విధంగా మిమ్మల్ని బిగ్ స్క్రీన్‌పై చూడటానికి ఏమైనా అవకాశాలు న్నాయా? అని ఓ నెటిజన్ అడిగారు. నా పొలిటికల్ స్పీచ్‌లు మీరు బిగ్ స్క్రీన్ పై చూస్తే తప్ప కనిపించను అని కేటీఆర్ బదులిచ్చారు. నాది వైజాగ్.. మీకు పెద్ద అభిమానిని సార్ అని మరొకరు ట్వీట్ చేశారు. నాకు కూడా వైజాగ్ అంటే ఎంతో ఇష్టమని కేటీఆర్ ట్వీట్ చేశారు.

(మిగతా 3లో..)

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చరిత్రహీనుడు: రేవంత్ రెడ్డి



మునుగోడు,ప్రజాపాలన ప్రతినిధి: రాజగోపాల్ రెడ్డి చరిత్ర హీనుడని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి విమర్శించారు. తన రాజకీయ జీవితంలో ఇప్పటి వరకు రాజగోపాల్ రెడ్డి వంటి ద్రోహిని చూడలేదని మండిపడ్డారు. మునుగోడు ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో నియోజకవర్గ కార్యకర్తల్లో భరోసా నింపడానికి శుక్రవారం చండూరులో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు రేవంత్ రెడ్డితో పాటు పార్టీ సీనియర్ నాయకులు జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంట్రాక్టుల కోసం అమిత్ షాతో ఒప్పందం**

కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్న రాజగోపాల్ రెడ్డిపై రేవంత్ విరుచుకుపడ్డారు. కన్న తల్లి లాంటి సోనియాను మోడీ, అమిత్ షా ఈడీ పేరుతో వేధింపులకు పాల్పడుతుంటే అవేమీ పట్టించుకోకుండా ఆయన బీజేపీలో చేరడానికి సిద్ధమయ్యారని మండిపడ్డారు. 75 ఏళ్ల వయస్సులో... కరోనాతో బాధపడుతున్న సోనియాను అమిత్ షా, మోడీ కక్షగట్టి ఈడీ విచారణ పేరుతో వేధిస్తున్నారని వాపోయారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. సోనియాను అవమానిస్తుంటే కాంగ్రెస్ కార్యకర్తలుగా ఊరుకుందామా అని ప్రశ్నించారు. సోనియా గాంధీని వేధిస్తోంటే పట్టించుకోకుండా రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం అమిత్ షాతో ఒప్పందం చేసుకున్నారని మండిపడ్డారు.

**చిత్తు చిత్తుగా ఓడించాలె**

కాంగ్రెస్ పార్టీని, సోనియా ప్రతిష్టను అమిత్ షా కాళ్ల దగ్గర పెట్టిన రాజగోపాల్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మునుగోడు అభివృద్ధి కోసమే రాజీనామా చేస్తున్నానని రాజగోపాల్ రెడ్డి చెబుతున్నారని... మరీ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తరపునే పోటీ చేయొచ్చు కదా అని ప్రశ్నించారు. జైలుకు పోయొచ్చిన రేవంత్ కింద పని చేయాలా అని రాజగోపాల్ రెడ్డి చెబుతున్నారని... కానీ ఆ కేసులన్నీ 2014 తర్వాత టీఆర్ఎస్, బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేసినందుకే పెట్టారని చెప్పారు. తాను 30 రోజులు జైల్లో ఉంటే అమిత్ షా 90 రోజులు జైల్లో ఉన్న విషయాన్ని రేవంత్ గుర్తుచేశారు. అమిత్ షా పక్కన నిల్చుంటే లేని బాధ తన పక్కన ఉంటే వచ్చిందా అని ప్రశ్నించారు. ఇన్ని రోజులు తిక్కలోల్లు కదా ఏదేదో మాట్లాడుతారు అని ఊరుకున్నామని... కానీ ఇప్పుడు సోనియాను మోసం చేసిన రాజగోపాల్ రెడ్డిని ఓడించాలని కంకణం కట్టుకున్నట్లు చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులిచ్చినా రాజగోపాల్ రెడ్డి పార్టీని మోసం చేశారని రేవంత్ రెడ్డి వాపోయారు.

## బీజేపీలో చేరితే అక్రమాలు సక్రమాలైతయా...?



నల్లగొండ, ప్రజాపాలన ప్రతినిధి: కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ మారనుండటంపై ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. చండూరులో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆమె రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరేందుకు సిద్ధమవడాన్ని తప్పుబట్టారు. ఆర్థిక ప్రయోజనాల కోసమే ఆయన బీజేపీలో చేరుతున్నారే తప్ప అభివృద్ధి కోసం కాదని విమర్శించారు. బీజేపీ కండువా కప్పుకుంటే నాయకుల అక్రమాలన్నీ సక్రమాలవుతాయా అని సీతక్క ప్రశ్నించారు. రాజకీయ కుట్రలో భాగంగానే గతంలో రేవంత్ రెడ్డిని జైలుకు పంపారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చడం బీజేపీ నైజంగా మారిందని సీతక్క మండిపడ్డారు. తల్లి పాలకు తప్పితే మిగతా అన్నింటికీ పన్ను వేసిన ఘనత బీజేపీకే దక్కిందని విమర్శించారు. సంపాదించడానికి టీఆర్ఎస్.. దాన్ని కాపాడుకునేందుకు బీజేపీ అన్నట్లుగా పరిస్థితి మారిందని.. కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేద ప్రజల కోసం పనిచేస్తోందని చెప్పారు.

## దాసోజు శ్రవణ్‌ను బుజ్జగిస్తున్న కాంగ్రెస్ లీడర్లు



హైదరాబాద్ :తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. ఆ పార్టీకి చెందిన నేతలు ఒకరి తర్వాత మరొకరు హస్తం కు హ్యాండ్ ఇస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బాటలో ఏఐసీసీ అధికార ప్రతినిధిగా ఉన్న దాసోజు శ్రవణ్ కూడా పార్టీ వీడేందుకు సిద్ధమయ్యారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవహారంపై శ్రవణ్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శ్రవణ్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు తెలియగానే ఆ పార్టీ నేతలు కోదండరెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ కలిసి దాసోజు ఇంటికి చేరుకుని బుజ్జగిస్తున్నారు. హస్తం పార్టీని వీడొద్దని నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఏఐసీసీ అధికార ప్రతినిధిగా ఉన్న దాసోజు శ్రవణ్.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి పోటీ కూడా చేసి ఓడిపోయారు. ఇటీవల పీజేఆర్ కూతురు విజయారెడ్డి ఈ మధ్యే కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ పరిణామంపై దాసోజు శ్రవణ్ అసంతృప్తితో రగిలిపోతున్నట్లు తెలుస్తోంది.

## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

**సాయంత్రమే ఓట్ల లెక్కింపు**



న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ నేడు జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టారు అధికారులు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. పోలింగ్ పూర్తవగానే శనివారం సాయంత్రమే ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎన్డీఏ అభ్యర్థి జగదీప్ దన్కర్‌కు స్పష్టమైన మెజారిటీ ఉండటంతో ఎన్నికలు లాంఛనప్రాయమేకానున్నాయి. జగదీప్ దన్కర్‌కు వైఎస్ఆర్‌సీపీ మద్దతు ప్రకటించింది. అలాగే.. దన్కర్‌కు బీఎస్పీ, ఏఐఏడీఎంకే, శివసేన, బీజేడీ, ఆర్ఎల్‌జేపీ మద్దతు ప్రకటించాయి. విపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా మార్గరెట్ ఆల్వా ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచారు. మార్గరెట్ ఆల్వాకు కాంగ్రెస్, ఎన్సీపీ, డీఎంకే, టీఆర్ఎస్, ఆప్ మద్దతు తెలుపుతున్నాయి. మరోవైపు.. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని టీఎంసీ నిర్ణయించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదవీకాలం ఈనెల 10వ తేదీతో ముగియనుంది.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా!
జై భీమ్
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేద్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బి.ఆర్.అంబేద్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేద్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా



కోరుట్ల, ఆగస్టు 05 (ప్రజాపాలన ప్రతినిధి):అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న ధరలకు నిరసనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా ఏఐసీసీ మరియు టీపీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నాలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశానుసారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేశారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా విధించిన జీఎస్టి మూలంగా నేడు నెలకు సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలు దేశ ఖజానాకు అదనంగా వచ్చి చేరినప్పటికీ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ఈ ప్రభుత్వాలు చేతులెత్తేశాయని కనీసం రక్షణ రంగంలో ఉద్యోగాలు ఇవ్వమంటే అగ్ని వీరుల పేరుతో నాలుగు సంవత్సరాలు పనిచేసి సరిపెట్టుకోమంటున్నారని దేశ రక్షణ రంగానికి బడ్జెట్ లో నిధులు పెంచడానికి పైసలు లేవు, దేశానికి వెన్నుముక లాంటి రైతులకు మద్దతు ధర ఇవ్వమంటే పైసలు లేవు, యువతకు ఉద్యోగాలు కల్పించమంటే పైసలు లేవు మరి పన్నుల రూపంలో వసూలు అవుతున్న లక్షల కోట్ల రూపాయలు ఎక్కడికి పోతున్నాయి కేవలం గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యాపారులు మాత్రమే ప్రపంచ కుబేరుల స్థానంలో నెంబర్ వన్, నెంబర్ టు స్థానానికి పోటీ పడడంలో ఈ మోడీ ప్రభుత్వం సహకరిస్తున్నది తప్ప దేశ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని అన్నాడు. ఇప్పటికే పలుమార్లు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల మూలంగా కూరగాయల నుండి మొదలుకొని ఉప్పు, పప్పు, నూనెల ధరలన్నీ కొండెక్కి కూసున్నయని అది చాలదు అన్నట్టు పాలు, పెరుగు, గోధుమపిండి, ఉప్పు, పప్పులు చివరకు చిన్న పిల్లలు తినే మ్యాగీ ప్యాకెట్లపై సైతం జి ఎస్ టి విధించి కన్నతల్లుల, ఆడపడుచుల ఉసురు పోసుకుంటున్నారని ఇది ముమ్మాటికి రాక్షస పాలన అని దయ్యపట్టాడు. కొత్త బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు శాంతి యుతంగా ప్రజా స్వామ్య పద్దతిలో ధర్నా రాస్తారోకో నిర్వహిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు పై పోలీసుల తోపులాటలో జువ్వాడి కృష్ణా రావు సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే కృష్ణా రావుని కాంగ్రెస్ శ్రేణులు హాస్పిటల్ కు తరలించారు. పోలీసుల తీరును అక్కడ సంఘటన స్థలంలో ఉన్న మహిళలు, ప్రజలు తీవ్రంగా తప్పు బట్టరని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు ఎం ఎ నయీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమండ్ల సత్యనారాయణ గౌడ్, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,మెట్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజి రెడ్డి,మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ హాఫీజ్ , కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అమరేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శశిందర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు సోమ నాగార్జున రెడ్డి, మ్యాదరి లక్ష్మణ్, అందే మారుతి బాపూజీ, శైదు గంగాధర్,మండల ఉపాధ్యక్షులు నబీ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషా, పట్టణ కార్యదర్శులు మ్యకల నర్సయ్య, దండవెని వెంకట్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుల కృష్ణా ప్రసాద్,పురాణం నాగరాజు, జీ గంగాధర్,కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఎన్ భూమయ్య, జబ్బార్, చిలివెరి విజయ్ కుమార్, నజ్జు, షకీల్ , ముజిబిత్, అతిక్,అమాన్, మణికంఠ,జమీల్, నవీన్ వేల్పుల,గడ్డం అనిల్ రెడ్డి,జక్కుల శ్రీకాంత్,జంబుక అజిత్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి ముహమ్మద్ నసీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటిన వైద్యులు డాక్టర్ గంద్ర కేశవ అన్వేష్



కోరుట్ల, ఆగస్టు 05 (ప్రజాపాలన ప్రతినిధి):రాజ్యసభ సభ్యులు ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా కోరుట్ల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ గంద్ర కేశవ అన్వేష్ జన్మదిన సందర్భంగా ప్రకాశం రోడ్డులో గల హనుమాన్ దేవాయలం ఆవరణలో మొక్కలు నాటారు. ఇంతటి మహోత్తర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎం.పి సంతోష్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు క్యాతం సృజన్, చిత్తారి ఆనంద్, బొలిశెట్టి రంజిత, సాయి చందు నేత,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఘనంగా మహంకాళి బోనాల పండుగ ఉత్సవాలు



మేడిపల్లి, ఆగస్టు5 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్లో మహంకాళి బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహంకాళి బోనాలను పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కొల్లు బాల్ రాజు ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, దుబ్బాక ఎమ్మెల్యే మాదవనేని రఘునందన్ రావు ఉప్పల్లో మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాద్దాలు తీసుకున్నారు. అనంతరం బోరంపేట మురళీ, గుమిడేల్లి క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గోరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, గొంగులూరి శ్రీనివాస శర్మ , రావుల బాలకృష్ణ గౌడ్, యూ బి చారి, డా శిల్పా రెడ్డి, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, మర్నేని ఫణీంద్ర,గోనె శ్రీకాంత్,సింగారం కార్తీక్, వర్కల రాజేందర్ గౌడ్, ఉప్పు శంకర్ గుప్తా,పుంజల రాకేష్ గౌడ్, బూత్కురి రాజేష్ గౌడ్,నాని నాగరాజు, నామ శ్రావణ్, ఆకుల ఋషికేశ్, దయ్యాల అమరెందర్ కురుమ, ఈదులకంటి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు కాంగ్రెస్ పార్టీ



వికారాబాద్ బ్యూరో 05 ఆగస్టు ప్రజా పాలన : ప్రతి కాంగ్రెస్ కార్యకర్త క్రమశిక్షణ హద్దులను దాటరాదని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ హితోపలికారు. అధికార టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అవాకులు చవాకులు పేలి చులకన అవుతున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొండ బాలకృష్ణారెడ్డి వేడుక వేదికలో వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు నిరుద్యోగం అగ్నిపత్ పంట నష్టపరిహారం వంటి విషయాలపై విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తీవ్రమైన ఆర్థిక మాంద్య%శీ% ఏర్పడిందని విమర్శించారు. అడ్డగోలుగా పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచలేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చతికిల పడుతున్నాయని ఘాటుగా స్పందించారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల పై అక్రమంగా ఈడీ కేసులు నమోదు చేసి విచారణ చేయడం అవివేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని ఏ కార్యకర్తను చిన్నచూపు చూడమని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కాలపరిమితి మూడు సంవత్సరాలు దాటిన ఒక్క అభివృద్ధి పనులు చేపట్టకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని తెలిపారు. ఎమ్మెల్యే ఆనందును బుడ్డోడు అనే సంస్కృతి మా వంశంలోనే లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే నా వయసు కన్నా చిన్న వ్యక్తి అయినా గౌరవంగానే సంబోధిస్తానని పేర్కొన్నారు. ఇద్దరు మాజీ మంత్రులను ఎన్నికల్లో ఓడించి ఎమ్మెల్యేగా గెలిచానని చెప్పుకోవడం సరికాదని అన్నారు. ఇద్దరు మాజీ మంత్రులు హోరా హోరీగా పోటీ పడడం వలన డాక్టర్ మెతుకు ఆనంద్ ఎమ్మెల్యేగా గెల్పొందారని గుర్తు చేశారు. మహిళా జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి పై అక్రమంగా దాడి చేయించడం అమానుషమని విమర్శించారు. ఎమ్మెల్యే ఆనంద్ తాను చెప్పదలుచుకున్న ప్రతి అంశాన్ని సోషల్ మీడియా వ్యక్తులచే లేనిపోని కల్పిత అసత్య ఆరోపణలతో వ్యక్తిగత దూషణలకు పాల్పడడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నాయకుడు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అని కూడా చూడకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో నేమోనని సందేహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆనంద్ టిఆర్ఎస్ కార్యకర్తలపై అమానుషంగా అమానవీయంగా అక్రమంగా కేసులు బనాయించి భయ భ్రాంతులకు గురి చేయడం సరికాదని హితవు పలికారు. ప్రజాసేవ చేయడానికి ప్రజలు మీకు అవకాశం ఇచ్చారని దానిని మీరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకముందు కాంగ్రెస్ పార్టీని గానీ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ను గానీ విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్ చేవెళ్ల పార్లమెంట్ మెంబర్షిప్ కోఆర్డినేటర్ చామల రఘుపతి రెడ్డి కమాల్ రెడ్డి ఎర్రవల్లి జాఫర్ అనంత్ రెడ్డి కాల్ కూడా నర్సింలు మాజీ జెడ్పిటిసి సాయిపాల్ రెడ్డి చాపల శ్రీనివాస్ ముదిరాజ్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాల్లో మరోసారి బారీ వర్షాలు కురిసే అవకాశం: డా. రాజేశ్వర్ నాయక్

బెల్లంపల్లి ఆగస్టు 5 ప్రజా పాలన ప్రతినిధి: రానున్న ఐదు రోజుల్లో మంచిర్యాల, ఆసిఫాబాద్, జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం, కోఆర్డినేటర్, సైంటిస్ట్ డాక్టర్, రాజేశ్వర్ నాయక్ తెలిపారు. శుక్రవారం నాడు ఆయన పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. వర్షాకాలం మొదలై రెండు నెలలు కావస్తున్న , ఇప్పటికే సాధారణ వర్షపాతం కంటే అధిక వర్షాలు జిల్లాలో నమోదు అయినాయని, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 560 మిల్లీలీటర్ల సాధారణ వర్షపాతంకు గాను దాదాపు 1150 (105% అధికం) మిల్లీమీటర్ల వర్షపాతం అధికంగా నమోదవడం జరిగిందినీ, అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో 570 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 1070 మిల్లీమీటర్లు (84% అధికం) వర్షాలు కురవడం జరిగిందినీ తెలిపారు, గత నాలుగైదు రోజులుగా వర్షాలు పడటం కొద్దిగా తగ్గుముఖం పట్టిన, మళ్లీ పెరిగే అవకాశం ఉందనీ వాతావరణ కేంద్రం హైదరాబాద్ నుండి సమాచారం అందిస్తున్నారని, దాని ప్రకారం రానున్న ఐదు రోజుల్లో మంచిర్యాల, మరియు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో తేలికపాటి నుండి అతి భారీ వర్షాలు నమోదయ్య అవకాశం ఉందనీ, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



జన్నారం, ఆగస్టు 05, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేసి , పారిశుధ్య పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామల పరిధిలో ఎన్ని మ్మొక్కలు నాటారో సంబంధించిన అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాంపూర్ గ్రామంలో మన ఊరు-మవ బడి పనులు పూర్తి చేయాలని ఎంఈవో ప్రధానోపాధ్యాయులు త్వారితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో ఎంపిడివో అరుణరాణి, ఎంఈవో విజయ్ కుమార్, ఎంపివో రమేష్, ఏపివో, ఈసీ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లు అందించి ఆదుకోవాలి: కొలిపాక శ్రీనివాస్ విజ్ఞప్తి



బెల్లంపల్లి, ఆగస్టు 5 , ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి, కెసిఆర్ అందిస్తున్న ఆసరా పెన్షన్లు రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఇవ్వకపోవడంతో పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆసరా పెన్షన్లను మంజూరు చేసి ఆదుకోవాలని ,బెల్లంపల్లి పట్టణ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్, ముఖ్యమంత్రి కేసీఆర్ ను శుక్రవారం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లోని వృద్ధులు, వికలాంగులు, ఒంటరిమహిళల, కు ఇస్తున్న ఆసరా ఫెన్షన్ లు, నెల దాటి 2వ నెల గడుస్తున్న ఆసరా ఫెన్షన్ రాకపోవడం వల్ల ముఖ్యంగా వృద్ధులు, పెన్షన్ పై ఆదారపడి జీవితాలు గడుపుతున్న వికలాంగుల పరిస్థితి, అగమ్య గోచరంగా ఉందని అన్నారు, వారి ఆకలి కేకలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యులకు, పార్లమెంటు సభ్యులకు, వివిధ రాజకీయ నాయకులకు, వస్తున్న జీతభత్యాలు వారు అనుకున్న ప్రకారమే వారి వారి ఖాతాల్లో, నిర్ణీత సమయాల్లో జమ అవుతున్నట్లుగానే, ఆసరా పెన్షన్లను లబ్ధిదారులకు సరైన సమయంలో అందించే ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యే ,ఎంపీలకు, ఒక నెల జీతాలు ఆలస్యమైన బ్రతకగలుగుతారు కానీ, ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్ల కోసమే ఎదురుచూస్తూ బ్రతుకుతున్న వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బ్రతకడం చాలా కష్టమని అందుకే ముఖ్యమంత్రి ప్రతినెలలో ఒక సమయం నిర్ణయించి, నిర్ణయించిన సమయంలో నే, ఆసరా పెన్షన్లు అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే 2018లో ఆన్లైన్ ద్వారా ఆసరా పెన్షన్ల కోసం నమోదు చేసుకున్న అర్హులైన వారందరికీ వెంటనే ఆసరా పెన్షన్లను మంజూరి చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.

## ఎస్సై ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి: జిల్లా ఎస్పీ సురేష్ కుమార్




ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 05 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఈ నెల 7న నిర్వహించబోయే ఎస్సై ప్రిలిమినరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పరీక్ష నిర్వాహక అధికారులతో జూమ్ యాప్ (ఆన్లైన్)లో పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్నెంట్స్, అబ్జర్వర్లు, రీజనల్ కోఆర్డినేటర్స్, పోలీస్ ఉన్నతాధికారులతో,ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 3 పరీక్షా కేంద్రాలు, కాజల్ నగర్ లో 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, మొత్తం 14 92 మంది అభ్యర్థులు రాత పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. చీఫ్ సూపర్డెంట్లు 6,అబ్జర్వర్లు 6, రూట్ ఆఫీసర్స్ 2, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్స్12, ఇన్విజిలేటర్స్ 63, సూపర్వైజర్ 01, విధులు నిర్వహిస్తారని తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ పరీక్ష ఉదయం 10 గం నుండి, మధ్యాహ్నం 01గంటల వరకు నిర్వహించబడుతుందని, ఒక్క నిమిషం ఆలస్యమైన విద్యార్థులను అనుమతించరాదన్నారు. కోవిడ్ నిబంధనల మేరకు మాస్క్ ధరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావు, డిఎస్పి శ్రీనివాస్, కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్, పోలీస్ మతాధికారులు, పరీక్ష కేంద్రాల అధికారులు పాల్గొన్నారు.

## మధిర మండలం మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షం



మధిర రూరల్ ఆగస్టు 5 మండలం పరిధిలో పట్టణంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో మండలం పరిధిలో దేశినేనిపాలెం అనేక గ్రామాల్లో పట్టణంలోని పలు రహదారులు జలమయ్యాయి. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించపోయింది. భారీ వర్షాల వలన ప్రజలెవరూ బయటకు రాకుండా గృహాల కే పరిమితమయ్యారు. భారి వర్షాలకు మధిర మండలం పట్టణంలో డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండటంతో వర్షపు నీరు ప్రధాన రహదారుల పైకి రావటంతో రహదారులన్నీ చెరువులుగా మారిపోయాయి. ఎక్కడ చూసినా వర్షపు నీరు చేరి రోడ్లన్నీ జలమయం అవడంతో వాహన దారులు, ప్రజలు బయటికి రావడానికి అనేక ఇబ్బందులు పడ్డారు. లడక బజారులోని డ్రైనేజీ పొంగటంతో రవాణా స్పందించిపోయింది. ఆ ప్రాంత ప్రజలు సుమారు మూడు గంటల పాటు బయటకు రాకుండా గడిపారు. డ్రైనేజీలను ఆక్రమించడం డ్రైనేజీలపై అక్రమ కట్టడాలు కట్టడంతో వరద నీరు బయటికి పోకుండా నివాస ప్రాంతాల్లోకి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షానికి లోతట్ట ప్రాంతాలైన లడక బజార్ ముస్లిం కాలనీలోని పలు గృహాల్లోకి వర్షపు నీరు చేరింది. భారీ వర్షాలకు మండలంలోని దేశినేనిపాలెం గ్రామంలో ఎస్సి కాలనీలోని పలు గృహాల్లోకి వర్షపు నీరు చేరుకుంది. మరో రెండు మూడు రోజులు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ చెప్పడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు రాంబాబు సిఐ మురళి పేర్కొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీవ్రత వేడుకలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి: పట్టణంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పండుగను తాండూర్ మహిళలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపార వేత్త శంకర్ యాదవ్ ఇంట్లో వరలక్ష్మి వ్రతం పూజ జరిగింది. ఈ కార్యక్రమానికి తాను మున్సిపల్ చైర్మన్ హాజరై స్వప్న పరిమల్ తీర్థప్రసాదాలు స్వీకరించారు. మా లక్ష్మి వ్రతం సందర్భంగా నియోజకవర్గంలోని తాండూర్ మండలంలో వైభవంగా జరిపారు.

## సివిల్ సప్లై కార్మికుల రేట్లు పెంచాలి



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 05 (ప్రజాపాలన, ప్రతినిధి) : సివిల్ సప్లై హమాలి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని,ఆసిఫాబాద్ సివిల్ సప్లై గోదాం వద్ద హమాలి కార్మికులతో శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు అల్లూరి లోకేష్, ఓదెలు, సిఐటియు పిలుపుమేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ సివిల్ సప్లై కార్మికుల రాష్ట్ర జేఏసీ ప్రభుత్వానికి డిమాండ్ నోటీసు ఇవ్వడంతో ఈనెల నేడు 6న చర్చలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ ధర పెరుగుదలతో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో,100 కిలోల బరువుకు, రూ 30 చెల్లించాలని, జేఏసీ డిమాండ్ చేస్తుందని, రూ 30కి ఒక్క పైసా కూడా తగ్గేది లేదని, అవసరమైతే సమ్మెకు సిద్ధమే నని జెఏసి కృత నిశ్చయంతో ఉందని, జనవరి 2022 నుండి అమలు కావాల్సిన కొత్త రేట్లు 8 నెలలు అవుతున్నా కేసీఆర్ ప్రభుత్వం పట్టింపు పంతాలకు పోకుండా వెంటనే ఒప్పందం చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. రేపు 6 న జరిగే చర్చలు విఫలమైతే సమ్మెకు సిద్ధంగా ఉండాలని సిఐటియు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై హమాలి కార్మికులు సుధాకర్, దివాకర్, శ్రీనివాస్, హేమాజీ, సురేష్, లోనారే, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం




కరీంనగర్ ఆగస్టు 5 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని, ధాన్యం కొనుగోలు పై మరోసారి కేంద్ర ప్రభుత్వంతో పోరాటానికి సిద్ధమవ్వాలని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే తాను మంత్రిని అయ్యానని తనపై నమ్మకంతో మూడు సార్లు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని హామి ఇచ్చారు. వెనకబడిన కులాలకు చెందిన రెండు శాఖల మంత్రిగా అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్ కు హంగుల కృతజ్ఞతలు తెలియ చేశారు. రైతు కుటుంబం నుంచి కరీంనగర్ ప్రజలు నాకు హ్యాట్రిక్ విజయాలను కట్టబెట్టారని, నన్ను నమ్మి గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం... ఈ ప్రాంత అభివృద్ధి కోసం భయంతో భక్తి తో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కరీంనగర్ నియోజకవర్గ అభివృఉఇటానన్నారు.సీఎం కేసీఆర్ లేవు అనకుండా కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నారన్నారు. సమైక్య పాలనలో సాగునీరు లేక ఇబ్బందులు పడ్డ పరిస్థితుల ను కళ్ళారా చూసి చలించి పోయామని ఇప్పుడాపరిస్థితి లేదన్నారు. పక్కనే గోదారమ్మ ప్రవహిస్తున్న చుక్కానీరు రాక సాగునీటి కోసం గ్రామాలకు గ్రామాలు కొట్లాడుకున్న రోజులు సాగు చేసేందుకు వర్షం చుక్క కోసం రైతన్నలు ఆకాశం వైపు రోజులు పోయాయన్నారు.స్వయం పాలనలో వేలాదికోట్ల నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కాళేశ్వరం జలాలను తీసుకొచ్చి ఉనికిని కోల్పోయిన చెరువులను బతికించామని,కాళేశ్వరం జలాలు వచ్చిన తర్వాత గుంట భూమిని విడిచిపెట్టకుండా భూమికి బరువయ్యే పంటను పండిస్తున్నామన్నారు. బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సాగు తాగు నీరు కరెంటు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఇప్పటికీ ఉన్నాయని, తెలంగాణ ప్రజల ధైర్యంతోనే ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రైతాంగం ధాన్యాన్ని పండిస్తే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసే బాధ్యత కేంద్రానిదే అయినప్పటికి ఖాధరు తేయడం లేదన్నారు.బీజేపీ పార్టీ అధికారం కోసం మతాల మధ్య ఘర్షణలు పెట్టిన ఘనత కాంగ్రెస్... బిజెపి పార్టీలదేనని ఆయన మండి పడ్డారు.తెలంగాణలో 60 శాతం మంది ప్రజలు కేసీఆర్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారని, పచ్చగా... సుస్థిరంగా ఉన్న తెలంగాణపై కాంగ్రెస్ బిజెపిలు విషం చిమ్ముతున్నాయని ఆయన ఆరోపించారు. ఏపీకి సాగునీరు కావాలని తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును కూడా కూల్చేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడే దమ్ము కేవలం కేసీఆర్ కు మాత్రమే ఉందనన్నారు. షర్మిల కేఏ పాలు తెలంగాణకు ఎందుకు వస్తున్నారో వారికే తెలియాలన్నారు.కొంత మంది ఇతర పార్టీ నేతలు తెలంగాణలో పని గట్టు కుని పర్యటిస్తున్నారని ఏం సాధించటానికో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.ఢిల్లీ పాలన కావాలా మన ఇంటి పాలన కావాలో తెలంగాణ ప్రజలు తెల్చుకోవాలని కోరారు. తెలంగాణలోనే కరీంనగర్ ను తల తలలాడే నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మంత్రి హామి ఇచ్చారు.త్వరలోనే గ్రామాల బాట పట్టి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నూతన పాలకవర్గం రైతులకు అండగా ఉండాలిని,వారికి దెబ్బ తాకితే ఆ నొప్పి తమదిగా భావించి ముందుకు సాగాలన్నారు.పదవి కోసం కాకుండా... పార్టీ కోసం జెండా పట్టుకున్న వారికే పదవులు లభిస్తాయని,పార్టీ కోనం కార్యకర్తలు నలక్తి వంచనా లేకుండా కృషి చేయాలన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు మంత్రిగా కాకుండా ఒక కార్యకర్తగా వారి గుండెల్లో ఉంటానని,అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందిస్తానని గంగుల భరోసా ఇచ్చారు. అనుక్షణం అందుబాటులో ఉంటానన్నారు.

## ఆగస్టు 6 న వాస్కులర్ సర్జరీడేను పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరం...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):హైదరాబాద్ లోని ప్రఖ్యాత వాస్క్యులర్ కేర్ సెంటర్ దీని ఫౌండర్ చైర్మన్ మరియు చీఫ్ ఎండో వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ జి వి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 2015 లో సోమాజిగూడ లో రాజ్ భవన్ పక్కన, 50 పడకల తో ఇంతకుముందు ప్రారంభమైన వాస్క్యులర్ కేర్ సెంటర్ ఇప్పటివరకు పదివేల కు పైగా వ్యాస్కూలర్ సర్జరీలు చేయటమే కాకుండా, ఏవి ఫిస్టులా క్రియేషన్ లో 95% పైగా సక్సెస్ రేట్ ని సాధించటం ద్వారా డయాలసిస్ పేషెంట్స్ కు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారు.బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లో 100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ని, 'ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్స్ పేరుతో ప్రారంభించారు.1994వ సంవత్సరం ఆగస్టు 6 వ తారీఖున, వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియాని స్థాపించటం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరము ఆగస్టు 6 వ తారీకు న వాస్కులర్ సర్జరీ డే గా జరుపుకోవడం జరుగుతుందని,వాస్కులర్ డే సందర్భంగా ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్ వారు ఆగస్టు 6వ తారీకు నుంచి ఆగస్టు 18వ తారీకు వరకు ఉచిత కన్సల్టేషన్ అవసరమైన పరీక్షల మీద కొంత తగ్గింపు, మరియు ముందుగా వచ్చిన 75 మంది పేషెంట్స్ కి ఉచిత సర్జరీ కూడా చేయాలని నిర్ణయించి నారు. ఈ ఉచిత సర్జరీకి ఇప్పటికే 15 మంది పేషెంట్లను రిజిస్టర్ చేయడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటుపలువురుడాక్టర్లు పాల్గొన్నారు.

## అంత్రోపాలజీస్ట్ స.వేం.రమేష్ తో మహాబోధి ఆత్మీయ సమావేశం





అనంతపురం, ప్రజాపాలన ప్రతినిధి:''తెలుగు రాష్ట్రాల కులాలు, ఉపకులాలు, అతి ప్రాచీన కళలు, పురాణ గాథలు మౌఖికంగా కథలు గా చెప్పే జాతులు , క్రమక్రమంగా తెరమరుగౌతున్నాయి వాటిని పరిరక్షించు కోవాలని పిలుపునిచ్చారు ప్రముఖ ఆంధ్రపోలజీస్ట్ సవేం రమేష్ ''మూడురోజులుగా సంచార జాతులు, కులాల మూలల సేకరణ, పరిశోధనలో భాగంగా, రాయలసీమకు 100టీ.యం.సి నీళ్ల సాధన ఉద్యమ కారుడు గొడ్డురామాంజనేయులు ఆహ్వానం మేరకు తమిళనాడు పుదుచ్చేరీ నుండీ విచ్చేసిన ప్రముఖ ఆంధ్రపోలోజిస్ట్ సావేంరమేష్ అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.ఈ సందర్భంగా మహాబోధి సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు దాసన్నగారి కృష్ణమూర్తి తమ నివాసంలో సావేంరమేష్ గారితో ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం లో ప్రతీ కులానికి వారి ఉపకులాలకు, బాషలకు వందల ఏళ్ళ చరిత్ర ఉందని, క్రమక్రమంగా అంతరించి పోయే దశకు చేరుతున్నాయన్నారు. అంతేగకుండా, భారత దేశంలో బౌద్ధ జైన మతాలకన్నా పూర్వం ఆరు మతాలున్నాయని, హిందూ మతం అనేది మార్పులతో సింధు కాస్త హిందుగా హిందూ మతంగా రూపాంతరం చెందినదన్నారు.వీటిని ప్రభుత్వం ద్వారా, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చి కళాకారులను ఆదుకుంటే వారిద్వారా చరిత్రను రికార్డు చేయవచ్చన్నారు.ఈ ఉద్యమంలో జేకే వేదా ఫౌండేషన్మా మరియు మహాబోధి సంయుక్తంగా కొందరు దాతలతో కలసి, సమావేశం ఏర్పాటుచేసి తమ తోడ్పాటు అందిస్తామన్నారు. ఇంకా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న బీసీ నాగరాజు మాట్లాడుతూ బీసీ కులాల అధ్యయనంలో మేముకూడా సహకరిస్తామన్నారు.100టీఎంసీ రామాంజనేయులు మాట్లాడుతూ రమేష్ నాకు మామగా భావిస్తానని, వారి ప్రయాణంలో నావంతుగా తొడ్పాటు అందిస్తున్నానని, ఇంకాచేయాల్సింది చాలా ఉందన్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన సవేం రమేష్ ను మహాబోధి కృష్ణమూర్తి, జేకే వేద ఫౌండేషన్ చైర్మన్ జ్యోతి, శాలువాతో సత్కరించారు, ఇంకా ఈ ఆత్మీయ సమావేశంలో న్యాయవాది శ్రీరాములు, సామజిక ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

## పొలిటికల్ పొత్తులపై కేటీఆర్ క్లారిటీ

(మొదటి పేజీ తరువాయి)

ట్యాంక్‌బండ్‌పై సండే ఫండే మళ్లీ ఎప్పుడు ప్రారంభిస్తారని ఓ హైదరాబాదీ అడగ్గా.. త్వరలోనే ప్రారంభిస్తామని ఆన్సర్? ఇచ్చారు. ఎన్నో ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణను ఎవరి చేతుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలని ఓ నెటిజన్ కోరగా.. మీ అందరి ఆశీర్వాదం, సహకారంతో.. తెలంగాణకు టీఆర్ఎస్ సేవ చేస్తూనే ఉంటుందన్నారు కేటీఆర్. ఇక.. తెలంగాణ బీజేపీ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ.. ప్రచారంలో దూసుకుపోతుంటే టీఆర్ఎస్ పెద్దలు ఎందుకు మౌనంగా ఉంటున్నారని మరో నెటిజన్ అడిగారు. దీనిపై కేటీఆర్ చమత్కారంగా స్పందించారు. ఖాళీ పాత్రలు ఎక్కువ చప్పుడు చేస్తాయని చమత్కారించారు కేటీఆర్. ఖమ్మంలోని చెరువులో సీనియర్ ఎన్టీఆర్ విగ్రహం పెట్టడంపై మీ అభిప్రాయం తెలుపండి సార్ అని ఒకరు కేటీఆర్‌ను ప్రశ్నించగా.. ఓ లెజెండ్ నాయకుడు ఎన్టీఆర్ గారిని గౌరవిస్తే.. తప్పేంటని కేటీఆర్ అడిగారు. అన్న బండి సంజయ్ ఎప్పుడైనా ఇంగ్లీష్‌లో ట్వీట్ చేసిండా? అని కేటీఆర్‌ను అడగ్గా.. దానికి మీరే సమాధానం చెప్పాలని కేటీఆర్ రిప్లై ఇచ్చారు.


## రాబోయే రోజుల్లో మరో తడోబాల కవ్వాల్ టైగర్ జోన్

### విలేకరుల అవగాహన సదస్సులో ఎఫ్ డివో మాధవరావు



జన్నారం, ఆగస్టు 05, ప్రజాపాలన: ఉమ్మడి జిల్లాలో అడవులను సంరక్షించుటం సమాజంలో జరిగే ప్రతి అభివృద్ధిలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని ఎఫ్ డివో మాధవరావు అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా అజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా జన్నారం, దండేపల్లి మండలలకు చెందిన విలేకరులకు కవ్వాల్ టైగర్ జోన్ లోని ఇందన్ పెల్లి రెంజ్ మైసమ్మ కుంట, గణిరేట్టుకుంటలో అడవుల పులుల సంరక్షణ పై అటవీశాఖ ఆద్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎఫ్ డివో మాట్లాడుతూ పెద్ద పులులు స్థావరాలను ఎర్పాటు చేసుకోవడానికి కవ్వాల్ టైగర్ జోన్ అనువైనదని కొన్ని కారణాల వల్ల పులులు టైగర్ జోన్ లో సంచరిస్తున్నప్పటికి స్థిర నివాసం ఎర్పాటు చేసుకోవడం లేదని అన్నారు. మహరాష్ట్రలోని తదోబా టైగర్ జోన్ మాదిరిగానే కవ్వాల్ టైగర్ జోన్ మారుతుందన్నారు. ఎంత చేసిన కోంత మిగిలే ఉంటుందని ఏమైన తప్పులు కనబడితే తమ దృష్టికి తీసుకోవాలని విలేకరులను కోరారు. అటవి రేంజ్ లో కలినడకన విలేకరులను తిప్పుతూ అడవిలో చేపట్టిన అభివృద్ధి పనులను స్వయంగా ఎఫ్ డివో వివరించారు. ఈ కార్యాక్రమంలో ఇందన్ పెల్లి, తాళ్లపెట్ రెంజ్ అధికారులు హాఫీజోద్దిన్, రత్నాకర్ రావు, జన్నారం దండేపల్లి మండలాల విలేకరులు, పారెస్టు సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుపై ప్రధాని తన వైఖరి చెప్పాలి



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 05(ప్రజాపాలన,ప్రతినిధి) : ప్రస్తుత వర్షాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రేగుంట కేశవ్ రావు మాదిగ డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కేశవ్ రావు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ సాధన కోసం 28 సంవత్సరాలుగా హలో రకాల ఉద్యమాలు చేస్తున్నామని, వేలాది మంది జైలు పలైనరని, దాదాపు 60 మంది ప్రాణత్యాగాలు అర్పించడం జరిగిందన్నారు. వర్గీకరణ లేకపోతే మాదిగ ఉపకులాల కు అసలు భవిష్యత్తు ఉండదని, వర్గీకరణ సాధన కోసం మాదిగ విద్యార్థులు, యువకులు, మహిళలు, అందరూ ఎస్సీల వర్గీకరణ సాధన కోసం మరో పోరాటానికి సిద్ధమై కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని తో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధపడాలనిఅన్నారు. ఈరోజు దీక్ష కార్యక్రమంలో మద్దతుగా శనిగరపు రాజయ్య, కమల, రాజక్క, అచ్చక్క, లక్ష్మి బాయి, ప్రసాద్, శ్రవణ్, లు ఉన్నారు.

Our Voice
అంబేడ్కర్ TV
(మాస్టర్ కీ టీవీ)
Our Right
(A UNIT OF JAI B BHOOMI NEWS CHANNEL LTD)
CIN NO: U7999TG2018PLC128263
GSTN:36AAECJ3935G1ZK, PAN : AAECJ3935G
https://youtube.com/c/MasterkeyTvNews
ambedkartvchannel2018@gmail.com

డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆశయ మిషన్ లో భాగస్వామ్యులు అవ్వండి

మహాత్మా జ్యోతిరావు పూలే , డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆలోచనా విధానమైనటువంటి పే బ్యాక్ టూ సొసైటీ, అను ఆశయంతో 2001 లో స్నేహ క్లబ్ గా ప్రారంభమై 15 సంస్థలను ఒకదాని తరువాత ఒకటి బ్యాంకింగ్, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మొదలగు సంస్థలను స్నేహ గ్రూప్ గా నిర్మించి ఇప్పుడు బహుజనుల కొరకు మాస్టర్ కీ TV ఛానెల్(అంబెడ్కర్ టీవీ ) ను స్నేహ గ్రూప్ లో భాగంగా నిర్మించ తలపెట్టాము. గత 21 సంవత్సరాలనుండి నమ్మకానికి మారుపేరుగా నిలిచి బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నది స్నేహ గ్రూప్.

"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు" - డా. బి. ఆర్. అంబేడ్కర్

భారత దేశంలో ఈ మాస్టర్ కీ టీవీ ఛానల్ (అంబేడ్కర్ టీవీ) ప్రత్యేక ఛానల్ ఎందుకంటే ?
1) బహుజనుల ఉద్యోగుల, సామజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్న సమస్యల మీద ఫోకస్ చేయటానికి.
2) TV స్క్రీన్ మీద బుద్ధుడు, పూలే, అంబేడ్కర్ ఫొటోలతో 24/7 కనిపిస్తూ, స్ఫూర్తిని నింపటానికి.
3) మండలాలు/నియోజకవర్గము వారీగా బహుజన నాయకులకు అంబేడ్కర్ టీవీ ఛానల్ యాజమాన్యులుగా చేయటానికి.
4) 100% బహుజనవాదముతో నడుస్తున్న ఛానల్.
5) ఈ దేశాభివృద్ధి కోరుకొనే ఎస్సి ఎస్టీ బీసీ, మైనారిటీ మరియు అభ్యుదయవాదుల వార్తలను ప్రసారం చేస్తున్న నెంబర్ -1 ఛానెల్.
6) ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పూలే , అంబేడ్కర్ల స్వేచ్ఛా వార్త విప్లవం.
7) 2025-26 తర్వాత మరాఠి, హిందీ, ఇంగ్లీష్ మరియు ఇతర బాషలలో అంబేడ్కర్ టీవీ ఛానెల్ ను తీసుకు రావడానికి.
8) డా. బి. ఆర్. అంబేడ్కర్ గారు కోరుకున్న మాస్టర్ కీ ని సాధించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం పనిచేస్తున్న పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)లాంటి సంస్థల యొక్క వార్తలకు ప్రాధాన్యం కల్పించటానికి.

మన మాస్టర్ కీ టీవీ కేబుల్ ఛానల్ ని , శాటిలైట్ టీవీ లైసెన్స్ పొందేందుకు ప్రణాళిక రచిస్తూ, వాటికి ప్రభుత్వం నిర్దేశించిన షరతులను నెరవేర్చడం కోసం బహుజనులందరిని TV ఛానల్ లో బాగస్వామ్యులుగా చేయటానికి నిర్ణయించడం జరిగింది. ప్రతి ఒక్క వాటా/సభ్యత్వం ఒక్కింటికి రు. 1000 చొప్పున కనీసము 10కి (10,000 రూపాయలు)తక్కువ కాకుండా, ఎన్ని వాటాలు/ సభ్యత్వాలు కావాలంటే అన్ని వాటాలు/ సభ్యత్వాలు ఇవ్వటానికి నిర్ణయించడం జరిగింది. మీకిచ్చిన వాటాలను అమ్మదలుచుకుంటే 2025 -26 సం. తరువాత, మార్కెట్ రేటు ప్రకారం అమ్మి నగదు చేసుకొనవచ్చును.
ఈ మిషన్ను విజయవంతం చేయడానికి మీ ఉద్యోగ సంఘాలను, ఉద్యోగులను, సామాజిక మరియు రాజకీయ వేత్తలను, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులను ఆహ్వానిస్తున్నాం. డి మాట్ అకౌంట్ ఓపెన్ చేసే బాధ్యతను కంపెనీ తీసుకుంటుంది.

మన సంస్థలను మనమే నిర్మించుకోవాలనిడా. బి. ఆర్. అంబేడ్కర్ మాటలను నిజం చేసే క్రమంలోప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మనవి.

Dr.K. శివ భాగ్య రావు, IRS-vrs Chairman
డా. గూడూరు సీతా మహాలక్ష్మి AP State Incharge (PARS)
డా. జె.బి.రాజు, IIS-vrs Managing Director

-:బ్రాంచ్ ఆఫీస్‌లు:-
హైదరాబాద్ : CH.విజయ్ - 7660027682
వైజాగ్ : అల్లాడి పున్నారావు- 9581616209
విజయవాడ-1 : నమ్మి అప్పారావు -9440137451
విజయవాడ-2: అంబెడ్కర్-9652364840
పొన్నూరు : P. ప్రకాశం - 8639287100
బాపట్ల : K. వరప్రసాద్ - 9440320562
కర్లపాలెం : K.రాజేశ్వర రావు -7732078794
చెరుకుపల్లి : Ch.డేవిడ్ - 8374268989

CORPORATE OFFICE: 6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
E-mail : ambedkartvchannel2018@gmail.com | website :www.ambedkartv.org | Tel : 040-23233989,7660027681
https://youtube.com/c/Masterkeytvchannel

ప్రజాపాలన


సంపాదకీయం

శనివారం 06, ఆగష్టు 2022

## తైవాన్‌కు అటూ ఇటూ..!

తైవాన్ పసిఫిక్ మహాసముద్రంలో ఓ ద్వీపం. ఇది దక్షిణ చైనాసముద్రానికి దగ్గరగాఉండటం వల్ల ఈ ద్వీపం తమ దేశంలో అంతర్భాగమని చైనా వాదిస్తోంది. ఈ ద్వీపాన్ని జపాన్ 1947లో చైనాకి విడిచి వెళ్ళింది. ఈ ద్వీపంలో ప్రజల సంస్కృతి,భాష,అలవాట్లు చైనీస్‌కి దగ్గరగా ఉన్నా, తైవానీయులంతా స్వతంత్ర కాంక్షను కలిగి ఉన్నారు. అది చైనాకి నచ్చలేదు.చైనాలో అంతర్భాగంగా కొన సాగాలని కోరేవారిని చేరదీసి చైనీస్ ప్రభుత్వం అక్కడ అశాంతిని సృష్టిస్తోంది. తైవానీయులు ప్రజాస్వామ్య ప్రియులు,నిజానికి ప్రజాస్వామ్య పాలనలోనే తైవాన్ బాగా అభివృద్ధి చెందింది.20వ శతాబ్దం నుంచి శరవేగంగా సాగుతున్న తైవాన్ అభివృద్ధియావత్ ప్రపం చం దృష్టిని ఆకర్షించింది.దీనిని తైవాన్ మిరాకిల్‌గా అభివర్ణిస్తుంటారు. సింగపూర్,దక్షిణ కొరియా, హాంకాంగ్‌లతో తైవాన్‌ను కలిపి ఫోర్ ఆసియా టైగర్లుగా కూడా అభివర్ణిస్తుంటారు. ఎక్కడ సహజవనరులు, అభివృద్ధి ఉన్నాయో వాటిని సొంతం చేసుకునేందుకు ప్రయ త్నించడం అమెరికా మొదటినుంచి అనుస రిస్తున్న విధానం. ఉదాహరణకు ముడి చమురు లభ్యతను బట్టి ఇరాన్,ఇరాక్‌ల సమీపంలో తమ స్థావరాలను ఏర్పాటు చేసుకుని అక్కడి వనరులను కొల్లగొట్టుకుని పోయేందుకు అమెరికా ప్రయత్నిస్తుం డటం వల్లనే మధ్య ఆసియాలో సమస్యలు ఉత్పన్న మవుతున్నాయి. అలాగే, హాంకాంగ్, సింగపూర్‌లలో కూడా వాణిజ్యవ్యాప్తిలో భాగస్వామ్యాన్ని కోరేందుకు అమెరికా తరచూ గొడవలు పడుతోంది.ఇప్పుడు అమెరికా దృష్టి తైవాన్‌పై పడింది.తైవాన్ తమ దేశంలో అంతర్భాగమనీ,దాని జోలికి వస్తే తీవ్ర ప్రతిఘటన త ప్పదని చైనా హెచ్చరించినా అమెరికా లెక్కచేయడం లేదు.దక్షిణ చైనా సముద్రంలో వియత్నాం,తైవాన్ తదితర దేశాల దీవులను కూడా తమవేనని చైనా బుకాయిస్తోంది. ఈ దీవుల్లో చమురు,అపారమైన ఖనిజ సంపద ఉన్నాయి. అయితే, ఈ దీవుల్లోని ఖనిజ,చమురు సంపదపై అమెరికా దృష్టి పడింది. దాంతో చైనా, అమెరికాల మధ్య ఘర్షణలు ప్రారంభమ య్యాయి. తైవాన్‌ని తమ దేశంలో కలిపేసుకుంటే ఈ సమస్య పరిష్కారం అవుతుందని చైనా భావిస్తోంది. తైవాన్‌లో చైనీస్ భాష మాట్లాడేవారూ,చైనా సంస్కృతికి దగ్గరగా ఉండేవారి సహకారంతో తైవాన్‌ని చైనా కబళించే ప్రయత్నాలు చాలా కాలం క్రితమే ప్రారంభించింది.అదే మాదిరిగా హాంకాంగ్‌ని కూడా త మ దేశంలో అంత ర్భాగంగా చైనా వాదిస్తోంది. చైనా పెత్తనానికి వ్యతి రేకంగా హాంకాంగ్‌లో కూడా ప్రజాస్వామ్య వాదులు ఉద్యమాలు చేస్తున్నారు. ముఖ్యంగా పౌరసత్వం విషయంలో హాంకాంగ్ వాదులు చాలా పట్టుదలతో ఉన్నారు. హాంకాంగ్ ఉద్యమ కారులకు కూడా అమెరికా మద్దతు ఇస్తోంది. అదే మాదిరిగా తైవాన్ ఉద్యమకారుల కు కూడా అమెరికా మద్దతు ఇస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా పార్లమెంటు అధ్యక్షురాలు నాన్సీ పెలోసీ తైవాన్ పర్యటన ప్రపంచ వ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించింది. తైవాన్‌లో అడుగు పెడితే సహించేది లేదు ఖబడ్దార్ అంటూ అమెరికాను చైనా హెచ్చరిం చింది. అయితే, చైనా హెచ్చరికలను పెలోసీ బేఖాతరు చేస్తూ మంగళవారం రాత్రి తైవాన్ రాజధాని తైపీలో ప్రవేశించారు. తైవాన్‌లో ప్రజాస్వామిక వ్యవస్థ పరిరక్షణకు అమెరికా పూర్తి సాయాన్ని అందిస్తుందని ఆమె ప్రకటించారు. ఆమె ఐరన్ లేడీగా ప్రసిద్ధి చెందారు.ఆమె ట్రంప్ హయాంలో ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజాస్వామిక వ్యవస్థపరిరక్షణ కోసం ఎక్కడ ఆమె అవసరం ఉంటుందో అక్కడికి అమెరికన్ పాలకులు పంపుతూ ఉంటారు. తైవాన్‌లో అమెరికా జోక్యాన్ని ప్రతిఘటిస్తూ చైనా యుద్ధానికి దిగితే, ఉక్రెయిన్,రష్యా యుద్ధం కన్నా ఈ ప్రాంతంలో తీవ్ర ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా,చమురు రవా ణాపై తీవ్ర ప్రభావం ఉండవచ్చు.చైనా,తైవాన్‌ల నుంచి ఎగు మతి,దిగుమతులు పూర్తిగా నిలిచిపోతే సెమి కండక్టర్ల తోపాటు ముఖ్యమైన వస్తువుల కొరత ఏర్పడ వచ్చు. అలాగే, తైవాన్‌పై ఎన్నో అంశాల్లో ఆధారపడిన చైనా కూడా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చు. చైనా ఎంత అభివృద్ధి సాధించినా, ముడి సరకుల విషయంలో తైవాన్‌పై ఆధారపడే ఉ ంది.మన దేశం తైవాన్‌తో అనధికార దౌత్యాన్ని నెరపుతోంది. సెమీ కండక్టర్లను తైవాన్ నుంచే దిగుమతి చేసుకుంటోంది. తైవాన్ సాధించిన అభివృద్ధిని చూసే తైవాన్‌ని తమ దేశంలో అంతర్భాగంగా చైనా ప్రకటించుకుంటోంది. తైవాన్‌కి మన దేశం అండగా నిలిస్తే చైనాతో సరిహద్దు సమస్యలు మరింత తీవ్ర తరం కావచ్చు.మొత్తం మీద తైవాన్ కోసం చైనా,అమెరికాల మధ్య ఉద్రిక్తతలు ఏర్పడితే ఆ రెండు దేశాలకే కాకుండాయావత్ ప్రపంచ దేశాలకూ సమస్యలు ఎదురవుతాయి.

# హిందూత్వ: సావర్కార్ ఏమన్నారు?




హిందూత్వ ఒక రాజకీయ పథకం. ఇది మొదటి నుంచీ ఒక వైరుధ్యాన్ని ఎదుర్కొంటున్నది. ఒక పక్క సమ్మిళితతత్వాన్ని ప్రతిపాదిస్తూనే మరో పక్క నిర్దిష్ట సామాజిక వర్గాలను తన లక్ష్య పరిధి నుంచి మినహాయిస్తున్నది. ఈ ధోరణి అయోమయాన్ని కలిగిస్తున్నది. దాని ప్రతిపాదనలను అర్థం చేసుకోవడాన్ని కష్టతరం చేస్తున్నది. ఇటువంటి పునాది వైరుధ్యంతో హిందూత్వకు నైతిక, సాంస్కృతిక న్యాయబద్ధత ఎలా సమకూరుతుంది? భారతావని సమస్త నాగరికతా వారసత్వమే హిందూత్వ అని విశ్వసనీయంగా ఉద్ఘోషించాలంటే ఆ రాజకీయ పథకం విశాల ప్రాతిపదికలు కలిగి ఉండాలి. అప్పుడే దానికి ధర్మ బద్ధత లభిస్తుంది. అయితే రాజకీయ అనివార్యతలు హిందూత్వను సంకుచితత్వం వైపు తీసుకువెళుతున్నాయి. కేవలం హిందూ మతస్థులతో మాత్రమే ఒకే ఒక్క రాజకీయ సమాజాన్ని సృష్టించడమే హిందూత్వ సంకల్పంగా ఉ ంది. ఇదెలా సాధ్యం? ఈ సంకల్ప సాధనకు ఎదురవుతున్న అవరోధాల నుంచి బయటపడేందుకు సంపూర్ణ నయవంచన లేదా నైతిక మూర?త్వం మినహా మరో మార్గముందా? భారత ప్రజలు ఇప్పుడు సంపూర్ణ శ్రద్ధాసక్తులతో అధ్యయనం చేయవలసిన, సంబంధిత కార్యాచరణలో పాల్గొనవలసిన భావజాలమే హిందూత్వ అని ఇటీవల విడుదలయిన ఒక కొత్త పుస్తకం మనలను ప్రేరేపిస్తోంది. అది వినాయక్ దామోదర్ సావర్కార్ (1883–1966) మేధో జీవితచరిత్ర. అయితే ఈ నిష్పాక్షిక రచన సైద్ధాంతిక గందరగోళం, చారిత్రక అస్పష్టత, వలసవాదంపై రాజకీయ ద్వైధీభావం, హిందూత్వ భావజాల స్వతస్సిద్ధ హింసా ప్రవృత్తికి నైతిక సమర్థనతో ముగిసింది. మొదట ప్రాథమిక వైరుధ్యాన్ని అర్థం చేసుకుందాం. అన్ని జాతీయ వాదాల వలే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (అంతకు ముందు హిందూ మహాసభ) ప్రవచించే జాతీయవాదం కూడా భారతదేశపు జాతీయతా అస్తిత్వం అనాది నుంచి ఉందని పేర్కొంటూ వలస పాలన పూర్వపు నాగరికతా యశస్సును గర్వకారణంగా భావిస్తోంది. ఈ మేధో వాదనను అంగీకరించేందుకు రెండు స్పష్టమైన సమస్యలు ఉన్నాయి. ఈస్టిండియా కంపెనీ దేశ పాలనాధికారాన్ని స్వాధీనం చేసుకోక పూర్వమున్న సమస్త సంస్కృతులు, సామాజిక సమూహాలను కలుపుకుంటూ భారత జాతీయతని నిర్వచిస్తారా? అలా అయితే చాలా వైవిధ్య సంస్కృతులు, సామాజిక సమూహాలు, విభిన్న మత సంప్రదాయాలు భారత జాతీయతలో భాగంగా ఉంటాయి. హిందువులతో పాటు సిఖ్‌లు, జైనులు, బౌద్ధులు మాత్రమే కాదు వలస పాలన ప్రారంభమవ్వక ముందే శతాబ్దాల నుంచి ఈ దేశంలో నివశిస్తున్న ముస్లింలు, క్రైస్తవులు కూడా భారత జాతీయతకు వారసులు అవుతారు. రెండో సమస్య మనం ఇప్పుడు హిందూ మతంగా భావిస్తున్న మతం ప్రభవించిక పూర్వం నుంచీ ఈ గడ్డపై నివశిస్తున్న దేశీయ ప్రజలకు సంబంధించినది. భారత జాతీయతకు మౌలిక వారసులుగా తమను తాము భావించుకునే హక్కు వారికి లేదూ? సమస్య కఠినమైనది. భారత జాతీయత పురాతనతకు, నవీనతకు విభజన రేఖ ఎక్కడ నిర్ణయిస్తారు? అది ఇటీవలి సహస్రాబ్దాలలో అయితే ముస్లింలు, క్రైస్తవులు కూడా భారత జాతీయతకు వారసులే. అయితే ఆ విభజన రేఖ ఇంకా పూర్వపు సహస్రాబ్దాలలోనిది అయితే హిందువులు కూడా మినహాయించబడతారు! ఈ రెండు కాల రేఖల పరిధిలో హిందువులు లేకుండా భారత జాతీయత వారసత్వం తమదే అని చెప్పుకోవడం ఎలా? ఈ సమస్యకు ప్రతిస్పందనే సావర్కార్ హిందూత్వ భావన. ఆదొక నవ భావన, కొత్త ఆలోచన. సావర్కార్ మేధో కృషి వివిధ సాహిత్య ప్రక్రియల (కవిత్వం, నాటకాలు, చరిత్ర, వాద ప్రతివాదాలు)లో, భాషల (మరాఠీ, ఆంగ్లం)లో, నడయాడిన ప్రదేశాల (లండన్, అండమాన్, మహారాష్ట్ర)లో, వివిధ రాజకీయ దశల (గాంధీకి ముందు, గాంధీ కాలంలో, గాంధీ అనంతరం)లో జరిగింది. ఆయన రచనా వ్యాసంగమంతా భారత జాతి, మరాఠాలు, తనను గురించిన చరిత్ర గ్రంథాలను వెలయించే ప్రయత్నమే. హిందూత్వ రాజకీయ వాదనలు, హక్కులు, అర్హతలను సమర్థించడమే ఆయన విద్వత్ వ్యాపకాల ఏకైక ఎజెండా.వినాయక్ చతుర్వేది రాసిన సావర్కార్ మేధో జీవిత చరిత్ర 'వి.డి. సావర్కార్ అండ్ ది పాలిటిక్స్ ఆఫ్ హిస్టరీ' ఒక పుణ్య పురుషుని జీవిత కథ కాదని నిశ్చితంగా చెప్పవచ్చు. హిందూత్వ ప్రతిపాదకుని పట్ల లౌకికవాద చరిత్రకారులు పలువురు అనుసరించిన దృక్పథాన్ని చతుర్వేది అనుసరించలేదు. తన కథానాయకుని కృషిని ఆయన చాలా జాగ్రత్తగా విశ్లేషించారు. చరిత్రలో సావర్కార్ స్థానం గురించి తనదైన తీర్పు ఇచ్చేందుకు చతుర్వేది ఆరాటపడలేదు. సావర్కార్ భావాలపైనే ఆయన తన దృష్టిని కేంద్రీకరించారు. ఆయన చుట్టూ ఉన్న వివిధ వివాదాలలోకి చతుర్వేది వెళ్లలేదు. వివిధ మారు పేర్లతో సావర్కార్ తనను తాను కీర్తించుకుంటూ రాసిన వివిధ జీవిత చరిత్రలు చరిత్రలో తనకొక సమున్నత స్థానాన్ని కల్పించుకోవడానికేనా? మహాత్మా గాంధీ హత్యకు జరిగిన కుట్రలో ఆయనకు ప్రమేయమున్నదా?... ఇత్యాది విషయాలకు చతుర్వేది ప్రాధాన్యమివ్వలేదు. మొత్తం మీద సావర్కార్ పరిస్థితుల పట్ల సానుభూతి దృక్పథాన్నే రచయిత చూపించారు. వర్తమాన భారత రాజకీయాల కోణం నుంచి సావర్కార్‌ను చూడవద్దని కూడా ఆయన కోరారు. ఇంచుమించు 500 పేజీల ఈ పుస్తకంలో సావర్కార్ రాజకీయ కార్యాచరణపై కాకుండా రాజకీయ సిద్ధాంతంపైనే చతుర్వేది తన దృష్టిని దృఢంగా కేంద్రీకరించారు.హిందూత్వ సైద్ధాంతిక వైరుధ్యాన్ని ఎలా పరిష్కరించారు? తన రాజకీయ క్రియాశీల జీవిత తొలిదశలో ఆయన ఎటువంటి పరిష్కారాన్ని చూపలేదు. ఆయన ప్రథమ ప్రధాన పుస్తకం '1857 సిపాయిల తిరుగుబాటు' గాథను జాతీయవాద కోణంలో పునరావిష్కరించింది. ఆ తిరుగుబాటును ఆయన 'భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం'గా ఆయన అభివర్ణించారు. ఈ దృక్పథం పూర్తిగా సమ్మిళిత జాతీయవాద చట్రంలో ఉందని మరి చెప్పనవసరం లేదు. నిజానికి, ఆయన ఏమి రాశారో చూడండి: 'ఇక ఇప్పుడు హిందువులు, ముస్లింల మధ్య విరోధ భావాన్ని గతానికి నెట్టివేయాలి. ప్రస్తుతం వారి మధ్య ఉన్న సంబంధాలు పాలకులు–పాలితుల మధ్య ఉండేవి కావు. విదేశీ పాలకులు, దేశీయ ప్రజల మధ్య ఉన్నటువంటివి అసలే కావు. ఇప్పుడు వారు సోదరులు. ఒక్క మతం మాత్రమే వారి మధ్య ఉన్న అంతరం'. హిందువులు ఇప్పుడు ముస్లింల పట్ల విద్వేషాన్ని చూపడం 'అన్యాయం, మూర?త్వం' అని కూడా సావర్కార్ స్పష్టం చేశారు. అయితే అండమాన్‌లో కారాగార వాసం అనంతరం సావర్కార్ వైఖరి పూర్తిగా మారిపోయింది. 1923లో తొలుత ప్రచురితమైన ఆయన పుస్తకం 'ఎస్సెన్షియల్స్ ఆఫ్ హిందూత్వ' లో హిందూ జాతీయవాద ప్రత్యేక భావజాల మూలాలు ఉన్నాయి.హిందువులు ఎవరు అని నిర్వచించడంలో ఎదురయిన సమస్యకు సావర్కార్ పరిష్కారం హిందూత్వ రాజకీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. హిందువులను కేవలం హిందూ మత అనుయాయులకే పరిమితం చేయకూడదు– అలా చేయడమంటే పాశ్చాత్య మత భావనను అనుకరించడమేనని ఆయన విశ్వసించారు. అంతేకాక హిందూ ధర్మాన్ని ఆవరించి ఉన్న సిఖ్, జైన, బౌద్ధ మతాలను మినహాయించడమే అవుతుందని ఆయన భావించారు. మరి ఎవరు హిందువులు? సావర్కార్ ప్రకారం మీ మాతృభూమి, పితృభూమి, పుణ్యభూమి 'హిందుస్థాన్' అయితే మీరు హిందువు. మాతృభూమి అనేది ఒక భౌగోళిక భావన. భారతదేశ భూభాగాలలో నివశించే వారందరికీ ఇది వర్తిస్తుంది. అయితే అన్ని జాతులు, తెగలు, మతాలు, సామాజిక సముదాయాలకు చెందిన వారందరూ ఈ భావన పరిధిలోకి వస్తారు. పితృభూమి భావన ఈ విశాలత్వాన్ని కుదిస్తుంది. ఒకరితో మరొకరికి రక్త సంబంధాలు ఉ న్న వారందరూ ఈ భావన పరిధిలోకి వస్తారు. అయినప్పటికీ ఇది గతంలో ఎన్నడో ఇస్లాం, క్రైస్తవ మతాలకు మారిన వారి వారసులకు పితృభూమి భావన నుంచి మినహాయింపు ఉండదు. మరి ఎవరు హిందువులు? ఇదీ సావర్కార్ చివరి షరతు: మక్కా లేదా జెరూసలేంను కాకుండా హిందుస్థాన్‌ను మాత్రమే తమ పుణ్యభూమిగా విశ్వసించేవారినే హిందువులుగా భావించాలని ఆయన స్పష్టం చేశారు. సరే, 'హిందువులు' భారత భూమికి రాక ముందు ఇక్కడ నివశిస్తున్న వారి మాటేమిటి? ఈ విషయానికి సావర్కార్ చాలా ప్రాధాన్యమిచ్చారు. భారత్‌కు వేద సంస్కృతీ, నాగరికతలను ఆర్యులే తీసుకువచ్చారని ఆయన ప్రగాఢంగా విశ్వసించడమే అందుకు కారణమని చెప్పవచ్చు. భారత భూమి మూలవాసులను హిందువులు హింసాత్మకంగా జయించారని, అయితే ఆ విజితులను హిందూ సంస్కృతిలో సంలీనం చేసుకున్నామని ఆయన నిక్కచ్చిగా వాదించేవారు. ఈ భావనలు, వాదనలు హిందూత్వను ఒక పొందికైన భావజాలంగా రూపొందించాయా? లేదు. హిందూత్వకు ఒక స్పష్టమైన నిర్వచనాన్ని సావర్కార్ ఇవ్వనే లేదని చతుర్వేది పుస్తకం స్పష్టంగా చెప్పింది. హిందూత్వ ఏమిటో చూపడానికి ఆయన చరిత్రను ఆసరాగా తీసుకునేవారు. చరిత్రను విశాల దృక్పథంతో అధ్యయనం చేసిన చరిత్రకారులు, మరీ ముఖ్యంగా భారతదేశ చరిత్రలో ఆదివాసీలు, ద్రావిడియన్ల గతానికి ప్రాధాన్యమిచ్చే చరిత్రకారులు ఎవరూ సావర్కార్‌తో ఏకీభవించరు. బయట నుంచి వచ్చిన హిందువులు భారత భూమిలో మొదటి నుంచీ ఉన్నవారిని హింసాత్మకంగా జయించడాన్ని నైతికంగా సమర్థించిన సావర్కార్ అదే విషయమై ముస్లిం దురాక్రమణదారులు, బ్రిటిష్ వలసపాలకులను ఎందుకు సమర్థించ లేదు? సావర్కార్ సిద్ధాంతాలు విద్వేష పూరిత, మత సంకుచితత్వ, హింసాత్మక హిందూత్వ రాజకీయ పథకాన్ని సమర్థిస్తున్నాయా? వినాయక్ చతుర్వేది పుస్తకం నేరుగా ఇటువంటి వాదన ఏదీ చేయలేదు. అయితే చదివి తీరాల్సిన ఈ మేధో జీవిత చరిత్ర మనకు మరే ఇతర అభిప్రాయాన్ని కలిగించడంలేదు.

## మాయావస్త్రం

నీకు తెలియకుండా
నిన్ను ముట్టుకోకుండా
నీ కంటికి కనబడకుండా
నీ శ్రమకు చిల్లు పెడుతున్నాడొకడు

నిలువెత్తుగా నిలబడి
కళ్లప్పగించి
నువ్వు చూస్తున్నా సరే
మాయా వస్త్రాన్ని నీపై కప్పి
మంత్రదండం
విసురుతున్నాడు చూడు
మార్కెట్ జూదంలో
ధర్మసుంకం పాచికలు
నిన్ను నడిసంద్రంలో
తూస్తున్నాయి తెలుసుకో


నువ్వు నిలబడ్డ నావలోకి
నీళ్లొస్తున్నాయి గమనించు
నీ బతుకు బొక్కబోర్లా
పడే సమయం
ఆసన్నమైందని తెలియకుండానే
నువ్వు చేజారి పోతున్నావు
చూసుకో

నీ పక్కనే సూటూ బూటేసుకుని
దర్జాగా నిలబడ్డోడు
నీ జేబును కత్తిరించి
ఉడాయిస్తుంటే తెల్వదా..
సమస్యల వరదలో కాగితప్పడవలా
కొట్టుకు పోతున్న బక్క జీవి
ఏదో ముల్లు నిన్ను ఛిద్రం చేస్తుంటే
గమ్మునుంటావా..

అమాయకుడా...
నీ వెన్నుపూస విరిచాక
నీ నడక ప్రశ్నార్థకమే..!

– డా.కటుకోఝ్వల రమేష్

## చందమామ



అదిగదిగో చందమామ
ఆకసాన చందమామ
అందమైన చందమామ
చుక్కల్లో చందమామ
చక్కనైన చందమామ
వెన్నముద్ద చందమామ
వెండిబంతి చందమామ
వెన్నెల దొర చందమామ
చల్లనయ్య చందమామ
చలువ జ్యోతి చందమామ
హాయినిచ్చు చందమామ
రేరాజు చందమామ
కలువసామి చందమామ
కవుల కవిత చందమామ
చిన్నారుల మేనమామ
చందమామ చందమామ!

– డి.కె.చదువులబాబు

# సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. ఆయన నినాదం..

**ఆయన గురించి** తెలిసిన వారెవరైనా ముక్కుసూటి మనిషని



గౌరవిస్తారు. ఎటువంటి సమస్యనైనా అవలీలగా పరిష్కరించడం ఆయనకు తెలిసిన విద్య... అందరూ నా వాళ్ళంటూ అందరి కోసం పనిచేయడం ఆయనకు వ్యసనం లాంటిది. వ్యక్తిగత అభివృద్ధి లేకుండా సమాజాభివృద్ధి సాధ్యం కాదంటారు. ప్రశ్నించేవారెవరూ శత్రువులుకారని, వారి విమర్శ ఎదుటివారిని సరైన దారిలో నడచుకునేలా చేస్తుంటాయంటారు ఆయన . దేశంలో వున్న ప్రతి ఒక్కరూ రిజర్వేషన్లు అనుభవించిన వాళ్ళేనని,...ఎస్సీలకు బీసీలకు మధ్య వున్న అంతరాలను తొలగించాలంటే... రాజ్యాంగాన్ని సమగ్ర అవగాహనతో అమలు పరచుకొనే చైతన్యవంతులు కావాల న్నదే ఆయన ఆకాంక్ష. ఐఏఎస్ ను అయినా .. అటెండరును అయినా ఒకే రీతిన గౌరవించే లక్షణం వారిది. మోరల్ వ్యాల్యూస్ లేని వాళ్ళు ఎంత గొప్ప వారయినా పట్టించుకోవాల్సిన అవసరం లేదంటారు వారు. ఆప్యాయతకు, నమ్మకానికి మానవతా విలువలకు నిలువెత్తు హృదయం వారిది. ఒక్కసారిగా ఏ విషయంలో అయినా వ్యతిరేకిస్తే.. ఇక మళ్ళీ ఆ విషయంలో రాజీ పడే వ్యక్తిత్వం ఆయనది కాదు. బహుముఖ రంగాల్లో ప్రవేశం ఉన్న రాజనీతిజ్ఞుడు. ప్రస్తుతం రాజకీయాలకు అర్థం లేదని, వ్యాపారమయం అయిన రాజకీయాలకు మంగళం పలికితేనే సమాజం బాగుపడుతుందంటారు. విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే ప్రజాస్వామ్యాన్ని నిలబెడుతాయని వారి అభిప్రాయం. సమాజంలో ఉన్న ప్రతి పౌరుడికి కుల, మత, ప్రాంత లింగబేధాలకు అతీతంగా ఒక – వ్యక్తికి ఒకటే ఓటు కల్పించిన భారత రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయించుకోవడంతో పాటు ప్రతి పౌరుడు సక్రమంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి అంటారు ఆయన. ఓటు చైతన్యం కోసం ప్రజల్లో అనేక కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని అంటారు. ఆయన. అట్టడుగు వర్గాల ప్రజలు రాజకీయ అధికారంతోనే దేశంలో సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చుంటారు. స్వచ్ఛందంగా ఓటు హక్కు ఆయుధాన్ని వినియోగించుకున్నప్పుడే బహుజను లకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని.... ప్రశ్నించే వారెప్పుడూ శత్రువులు కారని, చదువుకోవడం అంటే డిగ్రీలు పొందడం కాదని, ప్రతి ఒక్కరూ అన్ని విధాలుగా సంతోషంతో ఉండేలా చేయడమే నిజమైన డిగ్రీ అని, అందుకే చదువుకున్నోళ్లకే% ముందుగా చదువు చెప్పించాలని అంటారు ఆయన. మనిషిని మనిషిగా చూసే సమాజం ఏర్పడాలంటారు వారు. అందుకే అందరి కోసం అంద రితో జతకట్టాల్సిన అవసరం ఉందని అదే సబ్ కా సాత్– సబ్ కా వికాస్ అని ఆయన అంటుంటారు. ఆయనే గతంలో హుజురాబాద్ అసెంబ్లీ నుండి పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచిన ఇనుగాల భీమారావు ...దివంగత రాం విలాస్ పాశ్వాన్ సోదరుడు, ప్రస్తుత కేంద్రమంత్రి పశుపతి కుమార్ పారస్ జాతీయ అధ్యక్షుడుగా ఉన్న రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది ఇనుగాల భీమారావు పుట్టిన రోజు సందర్భంగా.... వారికి శుభాకాంక్షలు తెలుపుతూ స్పెషల్ ఫోకస్

చిన్న తనం నుండే సమస్యల పట్ల స్పందించే గుణం వారిది. పాఠశాల స్థాయిలో ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, బట్టలు, సకాలంలో అందక ఇబ్బంది పడుతున్న విషయాలను మీడియా ద్వారా జిల్లా అధికార యంత్రంగానికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించ గలిగారు. కుటుంబంలో చదుకున్నవారు ఎవరూ లేకున్నా ఆయనే క్లాస్ లో ఫస్ట్. దీంతో అభ్యుదయ భావాలున్న టీచర్స్ తన చదువు, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకునే వారు. వారిలో సుదర్శన్, మహమ్మద్ నాసర్, వరహా చార్, వీరయ్య, శివాజీ టీచర్లు ముందున్నారు. అయితే తనను పదవ తరగతిలో ఇబ్బందులు పెట్టాలనుకున్న కొంతమంది టీచర్ల అంచనాలను తలకిందులు చేసేలా ఫస్ట్ క్లాస్ లో పాసయ్యారు. ఆ రోజుల్లోనే అంతర్గతంగా కనిపించే కుల వ్యవస్థను పసిగట్టే వారు. స్వయంగా వివక్షతను చేసేందుకు స్థానికి అంటే అనుభవించారు. పదవ తరగతి పూర్తి అయ్యేంత వరకు అన్నివిధాలా తోడ్పాటును అందించిన తన మేనమామల కృషితో పాటు టీచర్ నాసర్ మహమ్మద్, పోస్టల్ సారన్నల మరువలేనిది. హుజురాబాద్ కు చెందిన బండ చంద్రయ్య, జన్ను థామస్ అనే టీచర్స్ డాక్టర్ అంబేద్కర్ గారి గురించి బోధించడంతో అంబేద్కరిజం వైపు వారి అరుగులు పడ్డాయి. కళాశాల స్థాయిలో ఎన్ ఎస్ ఎస్ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం వలన సమాజ సేవ పట్ల ఆసక్తి పెరిగింది. ఇక వెహికిల్ ఇన్స్పెక్టర్ అయితే ఎంతటి వారి వెహికిల్ ను అయినా ఆపి పరీక్ష చేయొచ్చని చెప్పిన టీచర్ పాపాలాల్ మాటలతో.. ఆటోమొబైల్ ఇంజనీరింగ్ చదవడం కోసం గజ్వేల్ లో గల ప్రభుత్వ ఆదర్శ గురుకుల పాలిటెక్నిక్ లో చేరారు. స్థాయిలో తోటి విద్యార్థులందరికీ సేవలందించాలనే దృక్పథం వల్ల పాలిటెక్నిక్ కళాశాలలో చేరిన మొదట్లోనే మెస్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికై వరుసగా రెండున్నర సంవత్సరాలు కొనసాగారు. వాస్తవానికి మెస్ సెక్రటరీ కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రొత్త విద్యార్ధి నాయకున్ని ఎన్నుకోవాలి. తోటి విద్యార్థులంతా చదువులో పూర్తిగా నిమగ్నమైతే భీమారావు మాత్రం ఎప్పుడూ తన చదువుతో పాటు తోటి విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేసేవారు. ప్రతిరోజు కాలేజ్ టైమ్ పూర్తికాగానే అందుబాటులో వున్న స్థానిక నాయకులతో కలిసి పాలిటెక్నిక్ కళాశాల పరిసర ప్రాంత గ్రామాలలో గల అణగారిన వర్గాల ప్రజలను చైతన్యం చేసేందుకు స్థానికి అంబేద్కర్ యువజన సంఘాలు చేపట్టే కార్యక్రమాల్లో నిమగ్నమయ్యే వారు. ఏదో ఒక గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘాల నిర్మాణంలో భాగస్వాములయ్యేవారు. ఆ క్రమంలో ప్రముఖ కవి, వాగ్గేయకారుడు మాస్టార్జీతో ఏర్పడిన పరిచయం పూర్తిగా డాక్టర్ అంబేద్కర్ గారి ఆశయ సాధన వైపు కొనసాగిస్తోంది. అంతే గాకుండా గజ్వేల్ పాలిటెక్నిక్ లో ఆటోమొబైల్ బ్రాంచ్ ను



తొలగించినందుకు ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించి తిరిగి ఆటోమొబైల్ బ్రాంచ్ ని తిరిగి కొనసాగించాలని సంబంధిత అధికార యంత్రాంగం దృష్టికి స్థానికంగా మంత్రి అయిన గీతా రెడ్డి ద్వారా ప్రయత్నించారు. చివరి సంవత్సరం పూర్తి కావస్తున్నా... పెండింగ్లో వున్న పాకెట్ మనీ, కాలిక్యు లేటర్, మినీ డ్రాఫ్టర్ మనీ కోసం, తాత్కాలికంగా వున్న హాస్టల్ను, కాలేజ్ని శాశ్వత భవనంలోకి తరలించాలని విద్యార్థులందరినీ కూడ గట్టి ర్యాలీగా తీసుకవెళ్ళి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇప్పించారు . న్యూస్ పేపర్ ద్వారా విషయం తెలుసుకుని కాలేజీ ని సందర్శించిన అప్పటి జిల్లా కలెక్టర్ డి ఆర్ గార్గ్ ని సైతం ఘెరావ్ చేసి సమస్యలకు పరిష్కారాన్ని సాధించుకున్నారు. పాలిటెక్నిక్ లో చదువుతున్నప్పుడే గ్రామీణ ప్రాంతాల్లో అప్పటికే తోలు ఉత్పత్తుల మీద జీవించేవారు ప్రభుత్వ సహాయం కోసం ప్రయత్నం చేస్తున్న విషయాన్ని తెలుసుకొని తనవంతుగా కృషి చేస్తున్న క్రమంలో లిడ్ క్యాప్ ద్వారా సంబంధిత నిరుద్యోగులకు ఉపాధికల్పించడం కోసం లిడ్ క్యాప్ ఉద్యోగుల సంఘం నాయకుడు సుంకపాక దేవయ్య గారితో పరిచయం పెరిగింది. ఆ తర్వాత సాహిత్య సాంస్కృతిక రంగంలో ఉన్న ఆసక్తి తో 1992 లో హైదరాబాద్ లో జరిగిన దరకమే ఆవిర్భావ సభల్లో భీమారావు పాల్గొన్నారు. తద్వారా ప్రముఖ రచయితలు బీ ఎస్ రాములు, కెజీ సత్యమూర్తి, ఊసా, వీ జీ ఆర్ నారగొని, ననుమాస స్వామి, మందకృష్ణ లాంటి వారితో పరిచయం ఏర్పడింది. దేశ రాజకీయాలను అతలాకుతలం చేస్తూ బహుజన రాజకీయాలకు బాటలు వేస్తున్న మాన్యవర్ కాన్షీరాం సభలకు భీమారావు హాజరయ్యారు. కరీంనగర్ లో జరిగిన సభ తర్వాత సంగారెడ్డి లో కార్యకర్తల సమావేశాన్ని ముగించుకొని హైద్రాబాద్ చేరుకునే వరకూ తెల్లవార్లు మూడుగంటల సమయం అయ్యింది. స్వయంగా కాన్షీరాం గారి పక్క సీటులో కూర్చుని ప్రయాణించిన అనుభవం మరువలేనిదని అంటారు భీమారావు. సమాజం పట్ల కాన్షీరాం గారికి ఉన్న పట్టుదలను సరైన రీతిలో అర్థం చేసుకుని ఆచరించడంలో ఆనాటి ఆంధ్రప్రదేశ్ నాయకులు విఫలం అయ్యారని అందుకే బహుజన ప్రభంజనం 1994 ఎన్నికల్లో కుదేలయ్యిందని భీమరావు అంటున్నారు. ఇక ఆనాటి ప్రభంజనం మళ్లీ మొదలవ్వాలంటే వ్యాపారమయం అయిన రాజకీయాలు అంతం కావాల్సిన అవసరం ఉందని భీమారావు అంటున్నారు. స్వతహాగా నాయకత్వ లక్షణాలు కలిగి ఉండటంతో ఐటిఐ 1995లో విద్యా ర్థులకు శిక్షణను ఇస్తూనే పలు సామాజికాంశాలపై ఉత్తేజపరిచే వారు. ఈ క్రమంలో కొద్దిమంది విద్యార్థులను వారి ప్రాంతాల్లో దళిత చైతన్య సభలని నిర్వహించేలా చేసారు. ఆ సభల్లో వక్తగా 'పాల్గొని ఆయా ప్రాంతాల ప్రజానీకాన్ని జాగృతం చేసేవారు. ఈ విషయాన్ని గమనించిన ప్రముఖ అంబేద్కర్ వాది, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారి జేబి రాజు 1995 లో కేంద్ర మంత్రిగా ఉన్న రామ్ విలాస్ పాశ్వాన్ నేతృత్వంలోని దళిత సేనలో రంగారెడ్డి జిల్లా దళిత సేన కార్యదర్శిగా భీమారావు కు బాధ్యతలు అప్పగించారు. దివంగత రాం విలాస్ పాశ్వాన్ నేతృత్వంలోని దళిత సేనలో క్రియాశీలకంగా ఉంటున్న సమయంలో తనను కలిసిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం ఎస్సీఎస్టీ బీసి వీవర్స్ అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు. అసోషియేషన్ గౌరవ అధ్యక్షులుగా ఆనాటి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ కేఎస్ రత్నం గారిని ఒప్పించారు. శిక్షణా కేంద్రాన్ని ఆనాటి ప్రజాప్రతినిధులు జీ వెంకట స్వామి, దేవేందర్ గౌడ్, సురవరం సుధాకర్ రెడ్డి , కొండిగారి రాములు, జిల్లా కలెక్టర్ రాణికుముదినిలు సందర్శించారు. బ్యాంకుల అధికార యంత్రాం గాన్ని రప్పించి శిక్షణాకేంద్ర ఆవశ్యకతను తెలుసుకునేలా చేయడంతో పాటూ శిక్షణ తీసుకున్న నిరుద్యోగులకు సైఫండ్ను ప్రభుత్వం నుండి అందించడంలో ప్రధానపాత్ర పోషించారు.

యువతలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసి వారిని ఆ రంగంలో ప్రయోజకులు చేయడంతో పాటు వారి కుటుంబాలను, తద్వారా సమాజాన్ని , రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధిపరచ వచ్చని ఆశించే అనేక కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. అందులో భాగంగా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిరుపేద ఎస్సీ, ఎస్టీ మైనార్టీ యువతీ యువకులకు పవర్లూమ్స్ పై శిక్షణను ఇప్పించి వారికి స్వయం సహాయక బృందాలను సహకార పద్ధతిలో హౌస్ కం వర్క్ షెడ్లను నిర్మించి, వస్త్ర తయారీ యూనిట్లను ఏర్పాటు చేయించి ఆర్థికంగా బలపరచాలని విశేషంగా కృషి చేశారు. శిక్షణాంతరం యూనిట్లను ఏర్పరుచుకుందామనుకునే తరుణంలో ప్రభుత్వ నిర్ణయాలు ఆ ప్రాంతాన్ని ఫ్యాబ్ సిటీగా ప్రకటించడంతో పాటు , సంస్థ ప్రధాన నిర్వాహకుల నిర్లక్ష్యంతో నిరుద్యోగుల ఆశలు అడుగంటిపోయాయి. దళిత సేనలో క్రియాశీలకంగా ఉంటున్న సమయంలో తనను కలిసిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను రాజకీయాలవైపు పయనింపచేసారు. ఎంతో మందిని నాయకులుగా తీర్చి దిద్దారు. కొందరు ప్రజా ప్రతినిధులుగా కూడా తయారు అయ్యారు. యువత, మహిళలు సాధికారత ప్రధానంగా ఎస్సీ ఎస్టీలు ఆర్థిక అభివృద్ధి సాధించడం కోసం అనేక అంశాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రులుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, డాక్టర్ రాజశేఖర్రెడ్డిల హయాంలోనే వారి దృష్టికి తీసుకువెళ్లిన వారు యువ నాయకుడు ఇనుగాల భీమారావు అనడంలో సందేహం లేదు.

## తెలంగాణ ఉద్యమం

దళిత సేనలో ఉంటున్న సమయంలో తనను కలిసిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను రాజకీయాలవైపు పయనింపచేసారు. మరోవైపు ప్రత్యేక తెలంగాణ కోసం కృషి చేస్తున్న సంస్థలలో పనిచేశారు. ఈ నేపథ్యంలో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, న్యాయవాది వి.ప్రకాశ్ తో ఏర్పడిన పరిచయం వల్ల తెలంగాణ మహా సభకు హైద్రాబాద్ సౌత్ జోన్ కన్వీనర్ గా బాధ్యతలను భీమారావు నిర్వర్తించారు. ప్రముఖ కవి, గాయకుడు గూడ అంజయ్య ముఖ్యఅతిథిగా, పోతు కనకరాజు సమన్వయంతో శంకర్ రావు నిర్వహణలో మహబూబ్ నగర్ – జిల్లా కొత్తూరు పారిశ్రామిక వాడలో నిర్వహించిన సభకు అధ్యక్షత వహించడం తన అనుభవానికి ప్రతీక.

## భీమారావు చేస్తున్న సేవలకు గుర్తింపుగా

ఒకవైపు సామాజిక రాజకీయ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూనే



న్యాయవాద విద్యను పూర్తిచేశారు. భీమారావు చేస్తున్న సేవలకు గుర్తింపుగా దళిత సేన వ్యవస్థాపకులు కేంద్రమంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ గారు మొదటిసారిగా మెదక్ జిల్లా టెలికామ్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమించారు. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ టెలికామ్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా భీమారావును నియమించి ప్రత్యేక గుర్తింపునిచ్చారు. కేంద్ర ఫెర్టిలైజర్ అడ్వైజరీ ఫోరమ్ సభ్యుడిగా, భారత ఆహార సంస్థకు తెలంగాణ ప్రాంత సలహా కమిటీ సభ్యుడిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించి అటు ప్రభుత్వానికి ఇటు వినియోగదారులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. తెలంగాణలో మూతపడ్డ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ప్రైవేట్ పరంకాకుండా తిరిగి ప్రభుత్వమే పునరుద్ధరించడంలో కీలక భూమిక పోషించారు. స్టీలు,ఎరువుల డీలర్ల నియామకంలో ఎస్సీఎస్టీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించేలా కృషి చేసారు. అంతేగాక దళిత సేన రాష్ట్రప్రచార కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2000ల సంవత్సరంలో పాశ్వాన్ గారి నాయకత్వంలో లోక్ జనశక్తి పార్టీ ఏర్పడటానికి తెలంగాణ ప్రాంతంలో భీమారావు తన వంతు కృషి చేశారు.

## రాజకీయ అడుగులు

2000ల సంవత్సరంలో రాం విలాస్ పాశ్వాన్ గారి నాయకత్వంలో లోక్ జనశక్తి పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్ నియామకం జరిగింది. భవనం వెంకట్రామ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీలో మొదటిసారిగా స్టేట్ పబ్లిసిటీ సెక్రటరీగా భీమారావుకు స్థానం దక్కింది. అనంతరం లోక్ జన శక్తి పార్టీలో జాతీయ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా, పార్టీకి రాష్ట్రప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రజా సమస్యల పట్ల, నిరుద్యోగ ఉపాధి,భృతి కల్పించాలని పార్టీ చేపట్టిన అనేక కార్యక్రమాలను విజయవంతం చేశారు. చిన్నరాష్ట్రాల ఏర్పాటు వల్ల అట్టడుగు వర్గాల వారికి మేలు జరుగుతుందని ఆశించిన డాక్టర్ అంబేద్కర్ గారి ఆలోచనలకు అనుగుణంగా లోక్ జనశక్తి అధినేత రామ్ విలాస్ పాశ్వాన్ తెలంగాణ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇవ్వడమే కాకుండా 2004 ఎన్నికల్లో కాంగ్రెస్–టీఆర్ఎస్ రాజకీయ ఎన్నికల పొత్తులో ప్రధాన భూమిక పోషించారు. ఆనాటి ఎన్నికల పొత్తులో భాగంగా లోక్ జన శక్తికి కొన్ని సీట్లు ఇస్తామని ప్రకటించిన టీ ఆర్ ఎస్... చివరికి చేతులెత్తేయడంతో, సొంతంగా పోటీచేసిన లోక్ జనశక్తి స్థానాల్లో హుజురాబాద్ అసెంబ్లీ నుండి భీమారావు పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు. 2009 ఎన్నికల అనంతరం మారిన స్థానిక పరిస్థితుల దృష్ట్యా అప్పటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ద్వారా భీమారావు కాంగ్రెస్ పార్టీ తీర్థం



పుచ్చుకున్నారు. అనేక అభివృద్ధి సంక్షేమపథకాలను అర్హులకు అందించడంలో విశేష కృషి చేశారు. విద్యఆరోగ్యం వల్ల ప్రత్యేక శ్రద్ధ చూపెట్టారు 2014 ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ గా పోటీ. చేసి 5 వేలకు పైగా ఓట్లు సాధించడం, పునర్విభజనలో రద్దయిన కమలాపూర్ అసెంబ్లీ –నియోజకవర్గం నుంచి 2008 ఉప ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి 7,800కు పైగా ఓట్లను సాధించడం భీమారావు నాయకత్వానికి నిదర్శనం. 2014 ఎన్నికల అనంతరం హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ గారిని మర్యాద పూర్వకంగా కలవడంతో వారు ఢిల్లీలో 2016 జనవరిలో ఇచ్చిన విందుకు ఆహ్వానించడం జరిగింది. అనంతరం తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన కార్యకర్తల ముందు పార్టీకి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. రాంవిలాస్ పాశ్వాన్ గారి మరణాంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో వారి తమ్ముడు కేంద్ర మంత్రి పశుపతి కుమార్ పారస్ కు అండగా నిలిచి రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీకి అధ్యక్షులుగా భీమారావు కొనసాగుతున్నారు. బీసీలకు ఎస్సీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని మహిళలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని చేసే డిమాండ్లకు భీమారావు సంపూర్ణమద్దత్తును ప్రకటించారు.

## నిరుద్యోగులకు అండగా

ఎంతటి సమస్యనైనా ఆకళింపు చేసుకుని పరిష్కారం ఉండటం.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ఆయన నినాదం... చదువుకున్నవాళ్లకే చదువు చెప్పాలంటారు..., వ్యక్తిగత అభివృద్ధే ... సమాజాభివృద్ధిగా, , సమాజాభివృద్ధి దేశాభివృద్ధిగా భావిస్తారు. బ్రతుకుతూ బ్రతికించు.. గెట్ యువర్ ఎంప్లాయ్ మెంట్ అండ్ ఆఫర్ ఎంప్లాయ్ మెంట్ టూ అదర్స్ అని అంటుంటారు. ఈక్రమంలోనే ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల కోసం బ్యాంకులు నిరుద్యోగులకు రుణాలు అందించడంలో అధికార యంత్రాంగ నిర్లక్ష్యాన్ని 2008 ఫిబ్రవరిలో హైద్రాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి భీమారావు తీసుకువెళ్లారు. క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్ అందిస్తున్న స్కీమ్ లను రాష్ట్రంలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి స్పందించి రాష్ట్రస్థాయిలో కూడా అలాంటి పథకాన్ని ప్రవేశ పెడదామని ఎస్సీ,ఎస్టీలను టాటా బిర్లాలుగా చేసేలా 5కోట్ల వరకూ రుణాన్ని అందిద్దామని ప్రకటించడం నిజంగా భీమారావు కృషే. రాష్ట్రస్థాయిలో క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్ నిర్మాణానికి ప్రభుత్వం కొంతమేరకు చర్యలు తీసుకున్నా..వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం అనేక



సాంకేతిక కారణాల సాకుతో ఆ ఫైలును అటకెక్కించడం దురదృష్టకరం. పరిశ్రమల ఏర్పాటుకు వ్యాపారాభివృద్ధికి గానూ ఎస్సీ ఎస్టీలకు ఉచిత అవగాహన సదస్సును 2009 నవంబర్ లో రవీంద్రభారతిలో భీమారావు ఏర్పాటు చేసారు. సదస్సు లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగంతో సందేశం ఇప్పించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి హాజరైన నిరుద్యోగుల్లో ఉత్సాహం నింపారు.ప్రతీఏటా ఇదే పరంపరలో నిర్వహించిన అనేక సదస్సుల్లో నాటి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సర్వే సత్యనారాయణ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డొక్కా మాణిక్య వరప్రసాదరావు, జూపూడి ప్రభాకర్ రావు, రాజేశ్వరరావు, సోమారపు సత్యనారాయణ, సీనియర్ ఐఏఎస్, ఇతర అధికారులు... డాక్టర్ దాసరి శ్రీనివాసులు, కరికాల వలవెన్, అప్పికట్ల భరత్ భూషణ్ కిషోర్ బాబులతోపాటూ అన్నివిభాగాల అధికారులతో సదస్సులో సందేశాలు ఇప్పించారు. ఇవేమి సదస్సులని, ఆ రోజుల్లో ఇలాంటి సదస్సులకు హాజరు కావడానికి ఇష్టపడని, విముఖత చూపిన కొందరు ఐఏఎస్ , ఐపీఎస్ లు నేడు అలాంటి సమావేశాలు పెట్టించడానికి తహతహలాడటం, వారు రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడానికి ఉరకలేయడం శుభపరిణామం అంటారు భీమారావు గారు. తనవంతు కర్తవ్యంగా ప్రభుత్వ బ్యాంకుల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో విశేష కృషి చేసారు. .చివరగా విద్యా వైద్యరంగాలలో ప్రజలకు ఉచిత సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అంటున్నారు. పక్కా ఇళ్లు లేని కుటుంబాలు కనబడకూడదని నిరుద్యోగ యువత ఉ పాధిలేకుండా ఉండకూడదనేది ఆయన లక్ష్యం. వారి ఆశయాలు లక్ష్యాలు నెరవేరాలని మనమంతా ఆశిద్దాం.

**(ఇనుగాల భీమారావు జన్మదిన సందర్భంగా)**

## శ్రీ దుర్గాపరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకం



వేడిపల్లి, ఆగస్టు 5 (ప్రజాపాలన ప్రతినిధి) :శ్రావణ మాసం సందర్భంగా వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ దుర్గాపరమేశ్వరి అమ్మవారికి శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా ఉదయం 6 గంటల నుండి పంచామృత అభిషేకము, శ్రీ సూక్త, దుర్గా సూక్త విధానంతో మహా అభిషేకం అహంకారం, సుహాసునలచే కుంకుమార్చనలు మరియు వడి బియ్యం అత్యంత వైభవంగా నిర్వహించారు .అలాగే వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో దేవాలయంలో జరిగిన సామూహిక వరలక్ష్మీ వ్రతాలులో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు .ఈ విశేష ఆర్జిత సేవల్లో పాలుపంచుకుని మహిళలు విశేషమంగా వాయినాలు సమర్పించుకున్నారు. ఈ విశేష ఆర్జిత సేవల్లో పాలుపంచుకునే భక్తులందరినీ ఆ జగన్మాత అనుగ్రహించాలని దేవాలయ అర్చక సిబ్బంది మరియు భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ కార్యకర్తకు ఐదు లక్షల చెక్



నవాబుపేట్. ప్రజా పాలన : మండలంలో. మ్యాదరి రవి వాళ్ళ మామ అనారోగ్య పరిస్థితి బాగాలేనందున మన ప్రియతమ నాయకుడు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి . గారికి తెలియజేయడం జరిగింది ఎన్ఓసి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మాడెమోని నర్సింలు ఎంపీపీ అన్నమయ్య మార్కెట్ చైర్మన్ మండే లక్ష్మయ్య సర్పంచ్ గోపాల్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లెపు నర్సింలు బద్రి, తదితరులు పాల్గొన్నారు తదుపరి . కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని ధర్నా




మధిర ఆగస్టు 05 ప్రజాపాలన ప్రతినిధి : మున్సిపల్ పరిధిలో శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం అయిన పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోపెంచిన పెట్రోల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని ధర్నా నిర్వహించి, స్థానిక తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మరియు. నియోజకవర్గ శాసనసభ్యులమల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి లిమల్లు నందిని విక్రమార్క హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీమతి మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూపెరిగిన నిత్యావసర ధరల వలన పేద మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడుతున్నారని రికార్డ్ స్థాయి లో పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, ఆర్థిక మాంద్యం.. నిరుద్యోగం, రాష్ట్రంలో పెరిగిపోయాయి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్ధ పాలన వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని.. అలాగే రాష్ట్రంలో భారీ వరదల కారణంగా తీవ్రంగా నష్టం జరిగింది. 20లక్షల ఎకరాలలో వివిద రకాల పంటలు పాడయ్యాయి. దాదాపు 2 వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఎలాంటి చలనంలేదు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయి అని. నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని, వరదలలో మృత్యువాత పడ్డ వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణులి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లికొమ్మినేని రమేష్లి చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిఅంబటి వెంకటేశ్వర్లులి బోనకల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిగాలి దుర్గారావులి ఎరుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లివేమిరెడ్డి సుధాకర్ రెడ్డిలి బి బ్లాక్ అధ్యక్షుడు లికన్నెబోయిన గోపి యాదవ్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్లు లికోనధని కువమార్, మునుగోటి వెంకటేశ్వరరావులి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి లిబందెల నాగార్జునలి మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి సర్పంచ్ లు లిపులి బండ్ల చిట్టిబాబు, షేక్ మదర్ సాహెబ్లి పట్టణ మైనార్టీల అధ్యక్షుడు లిషేక్ జహంగీర్, షేక్ ఫయాజ్లి పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు లిషేక్ బాజీలి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి కాంగ్రెస్ నాయకులు లిబండారి నరసింహారావు, శీలం నర్సిరెడ్డి, పారుపల్లి విజయకుమార్, చిలువేరు బుచ్చిరామయ్య, బోడెపుడి గోపీనాథ్, సూర్యదేవర కోటేశ్వరరావు గద్దల లాలయ్య., ఆదిమూలం శ్రీనివాసరావు, నిడమనూరు వంశీ, మైలవరపు చక్రి, తలుపుల వెంకటేశ్వర్లు నియోజకవర్గంలో అన్ని మండలాల ఎస్సీ బీసీ మైనారిటీ ఎస్ టి యూత్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు

## రెడ్డిగూడెంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ, ఆగస్టు 5 (ప్రజా పాలన న్యూస్) : తల్లాడ మండలంలోని రెడ్డిగూడెంకు చెందిన బద్ధం క్రిష్ణ రెడ్డి, తాళ్లూరి అజిత ఇటీవల మృతి చెందారు. శుక్రవారం వారి కుటుంబాలను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ దొడ్డా శ్రీనివాస రావు, టి. ఆర్. యస్ మండల అధ్యక్షుడు వీరమోహన్ రెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, సర్పంచ్ బద్ధం నిర్మల, టి. ఆర్. యస్ పట్టణ అధ్యక్షుడు జి. వి. ఆర్, టి. ఆర్. యస్ జోనల్ అధ్యక్షుడు బద్ధం. కోటిరెడ్డి, ఉపసర్పంచ్ వీరయ్య, సర్పంచ్ కోసూరి వెంకట నరసింహ రావు,టి. ఆర్. యస్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు దూపాటి. నరేష్ రాజు ఉన్నారు.

## రమణమ్మను సన్మానించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు..



తల్లాడ, ఆగస్టు 5 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మట్టమ్మ హెూటల్ అధినేత సరికొండ రమణమ్మను లయన్స్ క్లబ్ తల్లాడ మండల అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ ప్రతినిధులు శుక్రవారం సన్మానించారు. గత నెలలో భారీ వర్షాలు రావడంతో ముంపు ప్రాంతాల ప్రజలకు నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందించినందుకుగాను లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆమెను శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రమణమ్మ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలను పొందడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు మిట్టపల్లి నరసింహారావు, దారా శ్రీనివాసరావు, పులబాల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, అనుమోలు సర్వేశ్వరరావు, సరికొండ అప్పలరాజు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో ధర్నా



బెల్లంపల్లి ఆగస్టు 5 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, బెల్లంపల్లి పట్టణంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు పెట్రోలు, డీజీలు, వంటగ్యాసు, ధరలను పెంచి నిత్యవసర వస్తువులపై జిఎస్టి పెంచి ప్రజలపై అధిక భారం మోపుతున్నారని అన్నారు, నిరుద్యోగులకు పర్మినెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, అగ్ని ఫత్ వంటి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని, భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయి, పంట పొలాలు కొట్టుకుపోయి, నీట మునిగిపోయి, ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ, తినడానికి తిండి లేక, దీనావస్తలో ప్రజలు తల్లడిల్లుతుంటే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ప్రజలను ఆదుకోవడం లేదని వారు ఎద్దేవా చేశారు. అవినీతిలో కూరుకుపోయిన టిఆర్ఎస్ పార్టీ అంతమయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని వారన్నారు.అనంతరం ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు టి పి సి సి కార్యదర్శి ఎం, సూరిబాబు, గెల్లి జయరాం యాదవ్, కారుకూరి రామచందర్, తొంగల మల్లేష్, పార్టీ మండల అధ్యక్షుడు సింగతి సత్తయ్య (బెల్లంపల్లి) ఎండి ఈషా, (తాండూర్) జనగామ తిరుపతి,( నెన్నె లా) చింతం స్వామి, ఎస్, రవీందర్ రావు, తాళ్ళ కృష్ణమోహన్, ముత్తె భూమయ్య, పోచంపల్లి హరీష్, రామ్ టెంకి హరికృష్ణ, పెట్టెము రాయలింగు, చుంచు మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులతో ఎమ్మెల్యే డా. సంజయ్



జగిత్యాల, ఆగష్టు 05 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణంలో సీఎం సహాయనిధీ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో భాగంగా వార్డులలో పట్టణంలో పలు బీడీ కంపెనీలను సందర్శించి బీడీ కార్మికులతో మాట్లాడుతూ బీడీ పెన్షన్ మరియు సంక్షేమ పథకాల పై చర్చించగా మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి, ఎమ్మేల్యే కు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మేల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు బీడి పెన్షన్ ద్వారా ఒక్కొక ఆడబిడ్డకు 1 లక్ష 30 వేలకు పైగా నిధులు ఆడబిడ్డలకు వారి ఖాతాల్లో జమ అయ్యాయి అని, దేశంలో బీడి కార్మికులకు ఏ రాష్ట్రం పెన్షన్ ఇవ్వడం లేదని అన్నారు.

# బెల్లంపల్లిలో మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ అధికారులు




బెల్లంపల్లి ఆగస్టు 5 ప్రజాపాలన ప్రతినిధి: హరితహారం కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ లోని 24వ వార్డు రడగంబాల బస్తీ లో శుక్రవారం "డ్రై" డే సందర్భంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు,హరిత హారంలో భాగంగా వార్డు నెంబర్ .24 లో ఇంటింటికి మొక్కల పంపిణి చేయడంతో పాటుపురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలు అనుసరించి, ఫ్రేడే - డ్రైడే కార్యక్రమములో బాగంగా సీజనల్ వ్యాధుల నివారణ మరియు నియంత్రణ పై స్థానిక ప్రజలకు అవగాహన కలిపించడం జరిగిందినీ, డ్రైనేజిలలో,పైన బ్లీచింగ్ పౌడర్ చల్లించామని, దోమలు వృద్ధి చెందకుండా, నిల్వ ఉన్న వర్షపు నీటిలో మరియు గుంతలలో ఆయిల్ బాల్స్ వేయించామని మరియు ఫాగింగ్ చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమము లో చైర్ పర్సన్ జక్కుల శ్వేతా, మరియు ,సంబంధిత వార్డు కౌన్సిలర్ దామెర శ్రీనివాస్, వార్డు అధికారి శ్రీకాంత్ . శానిటరీ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్,జవాను . శ్రీనివాస్.టి ఎమ్.సి. దుర్గయ్య మరియు సి ఓ రామకృష్ణ, ఆర్ పి మాధవి . తదితర సభ్యులు, తెరాస నాయకులు పాల్గొన్నారు.


## పంది దాడిలో ఇరువురు మహిళలకు తీవ్ర గాయాలు



పాలేరు ఆగస్ట్ 5 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామంలో పందుల స్వైర విహారం తో ఇరువురు కు తీవ్ర గాయాలైయ్యాయి. విచక్షణరహితంగా దాడి చేసి గాయపరిచాయి. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన నందిగామ వెంకమ్మ, ఇస్సంపల్లి మరియమ్మ లు శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళుతుండుగా ఒక్కసారిగా పంది వచ్చి దాడి చేసింది. ఇరువురు ను విచక్షణరహితంగా దాడి చేయటం తో తీవ్ర గాయాలైయ్యాయి. ఆరుపులు, కేకలతో చుట్టుపక్కల వారు ఘటన స్థలం కు చేరుకుని పంది నుంచి ఇరువురు ను కాపాడారు. లేని పక్షంలో పరిస్థితి దారుణంగా ఉండేదని బాధితులు వాపోయారు. ఇరువురు ను ప్రభుత్వ హస్పిటల్ కు తరలించి వైద్య సేవలు అందించారు. పందులు ఇళ్ల మధ్యలో ఉండటం వలన ప్రజలపై దాడులు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## హాస్టల్స్ చరిత్ర-పూర్వాపరాలు



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ ఛైర్మన్**

ఎలుగందులలో కొత్తగా ఉద్యోగంలో చేరాను. హాస్టల్ వార్డెన్‌గా పని చేయడానికి ఎలాంటి శిక్షణ ఇచ్చేవారు కాదు. ఆ తర్వాత కాలంలో వార్డెన్‌గా అపాయింట్ అయినతర్వాత పదిహేను రోజులపాటు ఒక సీనియర్ వార్డెన్ దగ్గర హాస్టల్లో ట్రైనింగ్ వార్డెన్‌గా శిక్షణ ఏర్పాటు చేశారు. నేను అపాయింట్ అయ్యేనాటికి హాస్టల్ వార్డెన్ ఉద్యోగానికి హెచ్‌ఎస్‌సి కనీస అర్హత ఉండేది. సెకండరీ గ్రేడ్ టీచర్ ట్రైనింగ్ గానీ, బిఇడి ట్రైనింగ్ గానీ అర్హతగా నిర్ణయించలేదు. ఈ అర్హతలు ఉండాలని, 1976లో నియామకపు నిబంధనలను తయారు చేశారు. అప్పటినుండి టీచర్ ట్రైనింగ్ చేసినవాళ్లు వార్డెన్‌లుగా నియమింపబడుతూ వచ్చారు.

నాకు ప్రభుత్వ ఉద్యోగం కొత్త, ఊరు కొత్త, హాస్టల్ పని విధానం కొత్త, వాటి రికార్డుల నిర్వహణ ఏమీ తెలియదు. నాకు చార్జ్ అప్పటించిన వార్డెన్ వెంకటయ్యగారు ఒక్కొక్క రిజిస్టర్ చూపి ఎలా రాయాలో వివరించారు. సరుకుల బిల్లులు, జీతాల బిల్లులు ఎలా చేయాలో నేర్పించారు. ఆయనకు రావలసిన బిల్లులు కూడా ఆయన బదిలీ కావడంవల్ల నాచేత సంతకం చేయించి పాస్ చేయించారు. సరుకుల బిల్లులు గంగాధర పంచాయితీ సమితి కార్యాలయంలో పాస్ అయ్యేవి. ఎలుగందుల తన ప్రాభవాన్ని కోల్పోయి, కనీసం తాలూకాగానైనా మిగలలేదు. గంగాధర పంచాయితీ సమితిలో ఒక గ్రామంగా చేర్చారు. ఎలుగందుల నుండి కరీంనగర్ చేరి కరీంనగర్‌నుండి గంగాధర వెళ్లాలి. గంగాధర అనే గ్రామం కరీంనగర్‌నుండి జగిత్యాలకు వెళ్లే దారిలో ఇరవైరెండో కిలీమటర్ దగ్గర రెండు కిలోమీటర్ల లోపలికి ఉంటుంది. ఎలుగందుల నుండి కొదురుపాక మీదుగా గంగాధర చేరవచ్చు. గంగాధర చేరిన తర్వాత రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లాలి. అప్పుడు ఏ సౌకర్యాలు ఉండేవి కావు.

***గంగాధర పంచాయితీ సమితి:***

కరీంనగర్‌లో జిల్లా కార్యాలయం ఉండగా చుట్టూ తిరిగి గంగాధర్‌కు వెళ్ళడం చాలా కష్టంగా ఉండేది. అలా ఎందుకు జరిగిందో తెలియదు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ మొదట జిల్లా పరిషత్‌లో భాగంగా ఉండేదట. స్థానిక సంస్థల నిధుల నుండి ప్రైవేటు వ్యక్తులకు హాస్టల్ నడపడానికి ఇచ్చేవారట.

నేను ఉద్యోగంకు ఎక్కిన తర్వాత కొద్ది నెలల్లోనే గంగాధరకు పోయే అవసరం తీరిపోయింది. కరీంనగర్‌లోనే జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయానికి అన్ని అధికారాలు బదిలీ అయ్యాయి. అలా అప్పటినుండి ఎస్సీ, బీసీ, ఎస్టీ శాఖల హాస్టళ్లు ఒకే అధికారి పర్యవేక్షణలో కొనసాగుతూ వచ్చాయి.

కాలక్రమంలో ఎస్టీ డిపార్ట్‌మెంట్ వేరైపోయింది. బీసీ డిపార్ట్‌మెంట్ వేరైపోయింది. సోషల్ డిపార్ట్‌మెంట్ అలాగే కొనసాగుతూ వచ్చింది. మూడు డిపార్ట్‌మెంట్లు వేర్వేరు కావడంతో రూల్స్, ప్రమోషన్లు, బదిలీలు కూడా వేర్వేరుగా రూపొందుతూ వచ్చాయి. అయినప్పటికీ మూడు డిపార్ట్‌మెంట్లు కలిసి పని చేసేవాళ్లం.

హాస్టల్ ఎలా నడుస్తున్నదో చెప్పి, మీరు హాస్టల్ ఎలా నడుపుతున్నారు అని టి. లక్ష్మీనారాయణ వార్డెన్‌ను అడిగి తెలుసుకునేవాడిని. కరీంనగర్ సుభాష్ నగర్ హాస్టల్ నడిపే సాయన్నను, కాలేజీ ఎస్ఎమ్ఎస్ హాస్టల్ నడిపే చందర్‌రావును, కోరుట్లలో హాస్టల్ వార్డెన్‌గా పనిచేసే పి. నారాయణ వార్డెన్‌ను అడిగి, వారి అనుభవాలను తెలుసుకునేవాడిని. చూడబోతే ఎవరి అనుభవాలు వారివే అనిపించేవి. కరీంనగర్ పట్టణంలో ఉండే హాస్టళ్లు, వారి సమస్యలు వేరు. కోరుట్ల వంటి చోట ఉండే సమస్యలు వేరు. ధర్మపురిలో ఉన్న సమస్యలు వేరు. ఎలుగందులలో ఉండే సమస్యలు వేరు. ఆయా ప్రాంతాలను బట్టి, సామాజిక వర్గాల శ్రేణులను బట్టి సమస్యలు ప్రత్యేకంగా ఉంటాయి అని అర్థమైంది.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

# బస్సు సౌకర్యం డిపో మేనేజర్ కు వినతి




శేరిలింగంపల్లి -ప్రజా పాలన/ ఆగస్ట్ 4 :మసీదు బండ అపర్ణా సెరీనా సీనియర్ సిటిజన్స్ వారి కోరిక మేరకు గచ్చిబౌలి బస్సు డిపో మేనేజర్ ని కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ అపర్ణ సెరీనా చుట్టుపక్కల అపార్ట్మెంట్ వాసులు కొంతమంది సీనియర్ సిటిజన్స్ వచ్చి కలిసి బస్సు సౌకర్యం సరిగా లేదని ఎక్కడికైనా వెళ్లాలంటే బాగా ఇబ్బందికరంగా ఉందని ఉదయం సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరినట్లు తెలిపారు. వారి అభ్యర్థన మేరకు హెచ్ సి యు డిపో మేనేజర్ ని కలిసి ప్రతిరోజు డిపో నుండి ఉదయం 8 గంటల నుండి 10 గంటల మధ్య రాయదుర్గం, మియాపూర్ మెట్రో స్టేషన్ వరకు బయలుదేరే బస్సులను, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల సమయంలో మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి వయా లింగంపల్లి, రాయదుర్గం నుండి లింగంపల్లికి వచ్చే బస్సులను అపర్ణ సెరీనా మీదుగా బస్సు సౌకర్యం కల్పించవలసిందిగా మేనేజర్ ను కోరినట్లు తెలిపారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచర్ల ఎల్లేష్ , వినోద్ యాదవ్, బాబు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక పక్షపాతి సీఎం కెసిఆర్

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 05 ఆగస్టు ప్రజా పాలన : విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిఆర్ వికెఎస్ అధ్యక్షుడు జాన్సన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్ రాష్ట్ర అదనపు కార్యదర్శి నిరంజన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్ కరణ్ రావు జిల్లా టిఆర్ వీకేఎస్ అధ్యక్షుడు రఘునందన్ గౌడ్ జిల్లా టి ఆర్ వికెఎస్ కార్యదర్శి ధన్నారం రుక్మయ్య హరి ప్రసాద్ గౌడ్ పి రాములు హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కార్మికుల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. విద్యుత్ కార్మికుల సమస్యలు ఏవి ఉన్నా వెంటనే సానుకూల దృక్పథంతో ఆలోచించి పరిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు విద్యుత్ సమస్యలు రానీయకుండా అవిశ్రాంత అవిశ్రాంతంగా కృషి చేస్తున్న కార్మికులను అభినందిస్తున్నానని తెలిపారు. అనంతరం క్లబ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సమక్షంలో ఇతర యూనియన్ లకు చెందిన పలువురు కార్మిక నాయకులు టి ఆర్ వికేఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మురళి కృష్ణ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యుత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని పోరాటయోధుడు బోడేపూడి

**సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు**



బోనకల్,ఆగస్టు 5 ప్రజా పాలన ప్రతినిధి: మధిర మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరావు అలుపెరగని పోరాటయోధుడని సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముందుగా బోడేపూడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో 25వ వర్ధంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా తన జీవితంలో అలుపెరగని రాజకీయ పాత్రపోషించారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో బోడేపూడి ప్రముఖ పాత్ర పోషించారని, కమ్యూనిస్టు ఉద్యమమంటేనే బోడేపూడి గుర్తుకువస్తారన్నారు. అననుకూల పరిస్థితుల్లోను నిస్వార్థంగా, ఆదర్శవంతమైన ఉద్యమాలు నిర్మించి పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. దేశంలో, రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాచేసినప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. నియోజకవర్గ సమస్యలతో పాటు రాష్ట్ర ప్రజల సమస్యలపై కూడా అసెంబ్లీలో తనదైన శైలిలో ప్రస్తావించేవారని ఆయన కొనియాడారు. ఆయన పేరుతో బోడెపూడి విజ్ఞానకేంద్రం ఏర్పాటుచేసి అనేక మంది విద్యార్థులకు హాస్టల్, లైబ్రరీ సదుపాయాన్ని కల్పించి ఎంతో మందిని అభ్యుదయ భావజాలం వైపు తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు. అమరుల వర్ధంతి అంటే వారి ఆశయాలను, సిద్ధాంత భావజాలాన్ని ముందుకు తీసుకెళ్ళడమేనన్నారు. అమరవీరుల ఆశయసాధనకై ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ గ్రామ శాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు, గిరిజన సంఘం జిల్లాఉపాధ్యక్షులు గుగులోత్ పంతు, సిపిఎం నాయకులు చెన్నా లక్ష్యాద్రి, వార్డు మెంబర్ ఉప్పర శ్రీను, ఏసుపోగు బాబు, మచ్చ గురవయ్య, గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పేర్లు వ్రాసి ఆత్మహత్య చేసుకుంటా: స్థలం ఇచ్చిన దాత. బాధితుడు ఆకుల నరసింహారావు



పాలేరు ఆగస్ట్ 5 ప్రజాపాలన ప్రతినిధి: విద్యుత్ సబ్ స్టేషన్ కు తాళాలు వేసి ధర్నా, పురుగుల మందు డబ్బా తో ఆత్మహత్య యత్నంగేట్ తాళాలు తీస్తే... అధికారుల పేర్లు వ్రాసి ఆత్మహత్య చేసుకుంటా. - స్థలం ఇచ్చిన దాత. బాధితుడు ఆకుల నరసింహారావు. ఉద్యోగం ఇస్తారా... లేక ఆత్మహత్య చేసుకోమంటారా అని..ఓ బాధితుడు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పురుగుల మందు తో ఆత్మహత్య యత్నం కు పాల్పడాడు. సహచరులు చూసి ఆపటంతో ప్రమాదం తప్పింది. సిబ్బందిని విధుల్లోకి రాకుండా ప్రధాన గేట్ కు కార్యాలయం కు తాళాలు వేసి నిరసన చేపట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలంలోని చెరువుమాదారం గ్రామంలో 33 బై 11 కెవి. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఓ సన్నకారు రైతు నుంచి ప్రభుత్వం అర ఎకరం స్థలం ను 2014 లో తీసుకున్నారు. ఆ సయమంలో స్థల దాత కుటుంబానికి చెందిన ఆకులనరసింహారావు కు ఉద్యోగం ఇస్తామని అప్పటి మంత్రి అధికారులు,నాయకులు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో దాదాపు నాలుగేళ్ల పాటు సబ్ స్టేషన్ లో వెట్టిచాకిరి చేశాడు. కానీ ఒక్క పైసా వేతనం ఇవ్వలేదు. ఉద్యోగం ఇవ్వటం లేదు. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగి విసుగు చెందాడు. తనకు ఉద్యోగం ఇవ్వటం లో అధికారులు నిర్లక్ష్యం పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించటంతో అక్కడే ఉన్న గ్రామస్తులు చేస్తున్నారని శుక్రవారం సబ్ స్టేషన్ వద్ద నిరసన చేపట్టారు. తొలుతప్రయత్నం ను అడ్డుకున్నారు. ఇక చేసేది లేదని ప్రధాన గేట్ కు కార్యాలయం కు తాళాలు వేశారు. దీని వలన సిబ్బంది లోపలికి రాకుండాఇబ్బందులు పడ్డారు. లోపల ఉన్న వారు బయటకు వెళ్లేందుకు తీవ్ర ఇక్కట్లుపడ్డారు. ఈ సందర్భంగా బాధితుడు నరసింహారావు మాట్లాడుతూ..విలువైన స్థలం ను ఇచ్చే సమయంలో అధికారులు,ప్రజాప్రతినిధులు ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు.విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు.తనకు ఉద్యోగం వచ్చే వరకు నిరసన కొనసాగిస్తానని ఆవేదన వ్యక్తంచేశారు. గేట్ తాళాలు తీస్తే అధికారులు పేర్లు వ్రాసి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్



మధిర ఆగస్టు 5 ప్రజాపాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని 21వ వార్డు కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్ కోరారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 21వ వార్డులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె కోరారు. విష జ్వరాలు సోకకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల శివ ఆర్పి యామాల రత్న కుమారి ఆశా వర్కర్ జ్యోతి అంగన్వాడి టీచర్ విజయ కుమారి పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం శ్రావణమాస ఉత్సవాలు



మధిర ఆగస్టు 5 ప్రజాపాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయము నందు శ్రావణ మాస రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా పూజ అనంతరం దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు . శ్రావణ మాస రెండవ శుక్రవారం కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినారు చేసినారు. పూజ చేయించుకునే భక్తులు శ్రీమాన్ శేషాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం చేయించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారుఈరోజు సాయంత్రం వరలక్ష్మి వ్రతం మరియు కుంకుమ పూజలు జరుగును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజ్ఞప్తి చేస్తున్నాము

# టిఆర్ఎస్ పార్టీ హయాంలోనే మున్సిపాలిటీ అభివృద్ధి: లింగాల కమల్ రాజు



మధిర రూరల్‌ఆగస్టు 5 ప్రజా పాలన ప్రతినిధి శుక్రవారం నాడుమున్సిపల్ ఛైర్మన్ మొండితోక లత గారితో కలసి డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో పలు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ సెంటర్, భరత్ డిగ్రీ కళాశాల ప్రాంతంలో కాలిన నకన నడిచి డ్రైనేజీ, నీటి తొట్లు పరిశీలించి క్రిమిసంహారకముందును పిచికారి చేపించారుఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా డ్రైడే ఫ్రైడే కార్యక్రమం ప్రతి సంవత్సరం చేపట్టే విధంగా ఈ సంవత్సరం కూడా చేపట్టడం జరిగిందని, ప్రజలందరూ వర్షాకాలం కనుక నీటి తొట్లు, కొబ్బరి బొండాలు, పాత టైర్లు పరిసర ప్రాంతాలలో లేకుండా శుభ్రంగా ఉండాలని లేని పక్షంలో సీజనల్ వ్యాధులు బారిన పడవలసి వస్తుందని, మున్సిపల్ సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి అన్ని వార్డులను ఎప్పటికప్పుడు తిరుగుతూ ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే శుభ్రం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మొండితోక లత కమిషనర్ రమాదేవి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నాగేశ్వరావు సొసైటీ అధ్యక్షులు బిక్కి ప్రసాద్ నరేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ఆరి శ్రీనివాస్ అప్పారావు కౌన్సిలర్ మాధవి మున్సిపల్ సిబ్బంది టిఆర్ఎస్ల మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాస్ జీవి రెడ్డి వార్డ్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు



ఎర్రుపాలెం ఆగస్టు 5 ప్రజాపాలన ప్రతినిధి ఎరుపాలెం మండలం జమలాపురం గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా మహిళలతో ప్రత్యేక పూజలుఓం నమో వెంకటేశాయతెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం పుణ్యక్షేత్రంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన మరియు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు మరియు గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . దేవస్థానం తరపున అందరికీ పూజా సామాగ్రి, శేష వస్త్రము, మరియు ప్రసాదములు ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు రాజీవ్ శర్మ మరియు వేద పండితులు విజయ్ కృష్ణ మరియు అనంత యనచార్యులు గార్లు నిర్వహించారు . తదుపరి భక్తులందరికీ అమ్మవారి ప్రసాదాన్ని ఉచితంగా ఇవ్వడం జరిగింది. విచ్చేసిన భక్తులందరికీ అన్నదానం జరిపినాము. లోకకల్యాణార్థం మరియు సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ శ్రీ %దీ%. శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొని జయప్రదం చేసినారు.




# నిర్మాతగా ఆలియా ఒక ఆకు ఎక్కువే తింది!




ఆలియా భట్ ఇప్పటికే పాన్ ఇండియా స్టార్ డమ్ తో ఓ వెలుగు వెలుగుతోంది. ఇంతలోనే కింగ్ ఖాన్ షారూక్ తో కలిసి భాగస్వామ్యంలో నిర్మాతగా తొలి అడుగులు వేస్తోంది. ఆలియా నటించి నిర్మించిన తొలి సినిమా డార్లింగ్స్ విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలతో ఈ బ్యూటీ బిజీ బిజీగా ఉంది. ఓవైపు రణబీర్ కి తొలి సంతానం రూపంలో అపురూపమైన కానుకను ఇచ్చేందుకు సిద్ధమైన ఆలియా భట్ మరోవైపు వృత్తిపరమైన కమిట్ మెంట్లకు ఎలాంటి అన్యాయం చేయడం లేదు. తాజా ఇంటర్వ్యూలో ఆలియా డార్లింగ్స్ తో పాటు.. మీడియాతో ఇతర వ్యవహారాల గురించి మాట్లాడింది. వ్యక్తిగత జీవితం గురించి విపరీతమైన కవరేజ్ చేసేందుకు మీడియా తపిస్తోందని అలియా ఏకీభవించింది. నా పనిపై మీడియా చాలా దృష్టి కేంద్రీకరించిందని నేను భావిస్తున్నాను. దురదృష్టవశాత్తు రంగుల ప్రపంచం స్వభావం అలాంటిది. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. ఒక నటిగా లేదా నటుడిగా దీనిని అందరూ సైనప్ చేయాలి.. అని అన్నారు. కానీ చికాకు కలిగించే ఒక విషయం ఏమంటే తప్పుడు వార్తలు ప్రచారం చేయడం. ఫేక్ న్యూస్ ని సృష్టించడం వల్లనే నాకు చిరాకు వస్తుంది. కానీ డిజిటల్ గోళంలో దాన్ని నియంత్రించడం కష్టం... అని ఆలియా మీడియాలోని రెండో కోణం గురించి తన అభిప్రాయం తెలిపింది. ప్రొడక్షన్ లోకి అడుగుపెట్టడం తనలోని నటిపై ఎలాంటి ప్రభావం చూపలేదని ఆమె పేర్కొంది. డార్లింగ్స్ సెట్స్ లో చాలా కాలం పాటు నిర్మాతగా కాకుండా ఉద్యోగం చేయడానికి అద్దెకు తీసుకున్న నటిలా తిరిగాను అని ఛమత్కరించింది ఆలియా. నాలోని నిర్మాత కారణంగా నాలోని నటుడు పెద్దగా మారలేదు. వాస్తవానికి మేము సినిమా షూటింగ్ చేస్తున్నప్పుడు నేను సెట్స్ పై కేవలం నటిని మాత్రమే. ఆ సినిమా పూర్తయిన తర్వాత నాలోని నిర్మాత అసలు పనికి సిద్ధమైంది అని చెప్పారు. ప్రమోషన్ సమయంలో లేదా మూవీ విడుదలకు దగ్గరగా ఉన్న సమయంలో ఒక నిర్మాత హోదాలో అడుగడుగునా సినిమా తో ఉండాలి. ప్రణాళిక వ్యూహరచన పోస్ట్-ప్రొడక్షన్ ను పర్యవేక్షించడం.. ఎడిట్ కట్ని ప్రేక్షకులకు అందించే వరకు తనిఖీ చేయడం వగైరా వగైరా ఉంటాయి.. నటిగా నా సినిమాలన్నింటిలో నేను ఎప్పుడూ ఇన్వాల్వ్ అయ్యాను.. కానీ ఈ ప్రాజెక్ట్ నన్ను ఒక అడుగు ముందుకు వేసేందుకు అవకాశం కల్పించింది... అని తెలిపింది. ఏ సినిమాకి అయినా కాస్టింగ్ చాలా ముఖ్యం. ఆ విషయంలో క్లారిటీగా ఉన్నప్పుడు ప్రతిదీ చక్కగా సాగుతాయి. కాస్టింగ్ డైరెక్టర్లు.. వారి సహాయకుల కృషి దీనికి అవసరం. మొత్తం టీమ్ ని ఒకచోట చేర్చే ప్రొడక్షన్ వర్క్ ఉంటుంది... అని తెలిపింది. కెమెరా రోల్ చేసినప్పుడు మాత్రమే ఆకస్మికంగా మా పాత్రలలోకి మారతామని మేము సన్నివేశాన్ని ఎలా నిర్మిస్తామో గ్రహిస్తామని కూడా ఆలియా చెప్పింది. డార్లింగ్స్ మూవీ త్వరలో విడుదల కానుంది.

# శర్వాతో కలిసి ఆరోజు చిరు సినిమా చూసిందట!



ఇండస్ట్రీలో ఏ హీరోని కదిలించినా తను సినిమాల్లోకి రావడానికి మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తి అని చెబుతుంటారు. ఆయన నటించిన సినిమాలు చూసి పెరిగామని అలాంటి లెజెండరీ యాక్టర్ కారణంగానే సినిమాల్లోకి వచ్చామని చెబుతుంటారు. అయితే ఇప్పుడు ఓ హీరోయిన్ కూడా మెగాస్టార్ తనకు స్ఫూర్తిగా నిలిచారని చెబుతోంది. తనే కేరళ చిన్నది అనుపమ పరమేశ్వరన్. 'ప్రేమమ్' (మలయాళ) సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ కేరళ కుట్టి నితిన్ – త్రివిక్రమ్ ల 'అఆ'తో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నిఖిల్ హీరోగా నటించిన సూపర్ నేచురల్ మిస్టిక్ థ్రిల్లర్ 'కార్తికేయ2'తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ మూవీని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లపై అభిషేక్ అగర్వాల్ టీజీ. విశ్వప్రసాద్ నిర్మించారు. తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో పాన్ ఇండియా మూవీగా ఆగస్టు 13న విడుదల కాబోతోంది. ఇప్పటి వరకు మూడు రిలీజ్ డేట్ లు మారిన ఈ మూవీ ఫైనల్ గా ఆగస్టు 13ని ఫిక్స్ చేసుకుంది. నితిన్ నటించిన 'మాచర్ల నియోజక వర్గం' ఆగస్టు 12న విడుదల కానున్న నేపథ్యంలో 'కార్తికేయ 2' ని ఓ రోజు ఆలస్యంగా విడుదల చేస్తున్నారు. ఇదిలా వుంటే రిలీజ్ కి సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్ ని స్టార్ట్ చేసింది. ఈ సందర్భంగా ఓ మీడియాతో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ప్రత్యేకంగా ముచ్చటించింది. సినిమాలో తన పాత్ర చాలా బోల్డ్ గా వుంటుందని చెప్పుకొచ్చింది. సినిమా విజువల్ గా గ్రాండీయర్ గా వుంటుందని ఇదొక విజువల్ ఎక్స్ట్రావగాంజ అని తెలిపింది. విజువల్ ట్రీట్ వున్న ఫిలింస్ ని మాత్రమే జనాలు చూడాలనుకుంటున్నారని ఓటీటీలో సినిమా వస్తుందిలే ఇంట్లో కూర్చుని చూడొచ్చులే అనే ఫీల్ కి ఆడియన్స్ వచ్చారు. అయితే థియేటర్ ఇచ్చే ఎక్స్పీరియన్స్ వేరే' అని వెల్లడించింది. ఇక మీకు ఇష్టమైన హీరో ఎవరంటే చిరంజీవి గారు అని టక్కున చెప్పేసింది. ఎందుకంటే ఎక్కడికి వెళ్లినా.. ఎవరిని అడిగినా చాలా మంది చిరంజీవిగారే మాకు స్ఫూర్తి అని చెబుతుంటారు. ఆయనొక లెజెండ్.. అందుకే ఆయనంటే నాకు చాలా ఇష్టం. ఆయనే నా ఫేవరేట్ హీరో. అని చెప్పేసింది. అనుపమ. ఇదే సందర్భంగా ఓ విషయాన్ని బయటపెట్టింది. శర్వానంద్ తో నటించిన 'శతమానం భవతి' 2017 జనవరి 14న సంక్రాంతి సందర్భంగా విడుదలైంది. దీనికి మూడు రోజులు ముందు అంటే జనవరి 11న చిరు సినిమా 'ఖైదీనంబర్ 150' విడుదలైంది. 'శతమానం భవతి' రిలీజ్ రోజు శర్వానంద్ తో కలిసి అనుపమ.. చిరు సినిమా 'ఖైదీనంబర్ 150'ని థియేటర్లో చూసిందట. ఇదే తను చూసిన చిరు ఫస్ట్ ఫిల్మ్ అని చెప్పి షాకిచ్చింది.

# రొమాంటిక్ కథలు మన ఒంటికి పడవబ్బా !

జీవితంలో ఏ విషయంలోనైనా ప్రయత్నమో .. ప్రయోగమో చేస్తూ వెళ్లవలసిందే. అప్పుడే ఏది ఫలిస్తుందో .. ఏది వికటిస్తుందో .. అసలు మనం దేనికి పనికి వస్తామో అని విషయంలో ఒక క్లారిటీ వచ్చేస్తుంది. తనకి ఆ క్లారిటీ వచ్చేసిందని కల్యాణ్ రామ్ చెప్పాడు. ఇంతకీ ఆయన చెప్పిన మాటేంటంటే .. ఇకపై రొమాంటిక్ కథల జోలికి వెళ్లనని. అందుకు కారణం ఆయనకి ఎదురైన అనుభవమే. కల్యాణ్ రామ్ చూడటానికి మంచి హైటూ .. పర్సనాలిటీతో ఆకర్షణీయమైన రూపంతో ఉంటాడు. ఒక హీరోకి ఉండవలసిన లక్షణాలు ఉన్నాయి. అయితే కల్యాణ్ రామ్ కాస్త రఫ్ గా కనిపిస్తాడు. ఆయన బాడీ లాంగ్వేజ్ కూడా అలాగే అనిపిస్తుంది. అందువలన ప్రేమకథలకు ఆయన సెట్ కాలేదు. ప్రేమకథలకు కవసలసిన సాఫ్ట్ లుక్ కీ .. సున్నితమైన భావోద్వేగాలకు ఆయన కాస్త దూరంగా కనిపిస్తాడు. అందువలన హీరోగా తాను చేసిన 'తొలిచూపులోనే' .. 'అభిమన్యు' సినిమాలు పరాజయం పాలయ్యాయి. ఆ తరువాత చేసిన 'నా నువ్వే' అనే రొమాంటిక్ సినిమా కూడా ఘోరంగా దెబ్బతింది. ప్రేమకథల్లో తనని జనం చూసే పరిస్థితి లేదనే విషయం ఆయనకి అర్థమైపోయింది. ఫ్యామిలీ ఎంటర్టైనర్ జోనర్లో మరోసారి ఆడియన్స్ ను మెప్పించడానికి 'ఎంతమంచివాడవురా' సినిమాతో ఆయన చేసిన ప్రయత్నం కూడా ఫలించలేదు. తాను సాఫ్ట్ రోల్స్ చేస్తే వర్కౌట్ కావడం లేదనే విషయం ఆయనకి స్పష్టమైంది. ఈ నేపథ్యంలోనే ఆయన 'బింబిసార' సినిమాను చేశాడు. ఇది సోషియో ఫాంటసీ క్రిందికి వస్తుందనే చెప్పాలి. ఈ సినిమాలో హీరో ఆయనే .. విలన్ ఆయనే. డిఫరెంట్ గా ట్రై చేయడం వలన ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. తనకి అచ్చిరాని లవ్ .. రొమాన్స్ కథల జోలికి ఇకపై వెళ్లననీ .. యాక్షన్ తో కూడిన 'బింబిసార' తరహా ప్రయోగాలు చేస్తూ వెళతానని కల్యాణ్ రామ్ చెప్పాడు. ఎన్టీఆర్ సినిమాకి ఒక నిర్మాతగా తాను రెడీ అవుతున్నానని ఆయన అన్నాడు. 'ఆర్ ఆర్ ఆర్' తరువాత వచ్చే ఎన్టీఆర్ సినిమాపై అంచనాలు భారీగా ఉంటాయనీ అందువలన ఆ స్థాయి అంచనాలను అందుకోగలిగే ప్రాజెక్టును సెట్ చేయడానికి కొంతసమయం పడుతుందని చెప్పాడు. ఇక గతంలో తన బ్యానర్లో బాలయ్య బాబాయ్ తో ఒక సినిమా చేయడానికి ప్రయత్నిస్తే కుదరలేదనీ త్వరలో ఆయనతో ఒక సినిమా తప్పకుండా ఉంటుందని అన్నాడు.

# ఆహా పక్కా కమర్షియల్ సినిమా వచ్చేసిందోచ్..!




గోపీచంద్ హీరోగా రాశి ఖన్నా హీరోయిన్ గా రూపొందిన పక్కా కమర్షియల్ సినిమా జూలై 1వ తారీకున ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. సినిమా కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో బన్నీ వాసు ఈ సినిమా ను అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించడం జరిగింది. సినిమా ను థియేటర్ లో చూడని వారు ఓటీటీ స్ట్రీమింగ్ కోసం వెయిట్ చేశారు. ఎట్టకేలకు ఆహా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు పక్కా కమర్షియల్ సినిమా వచ్చేసింది. నేటి నుండి ఆహా లో పక్కా కమర్షియల్ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేక్షకులు ఇప్పటికే ఆహా లో పక్కా కమర్షియల్ ను స్ట్రీమింగ్ చేస్తూ ఉన్నారు. ఫ్యామిలీ ఆడియన్స్ తో పాటు యూత్ ప్రేక్షకులు కూడా పక్కా కమర్షియల్ సినిమా ను స్ట్రీమింగ్ చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. గోపీచంద్ ను లాయర్ గా చూపించిన దర్శకుడు మారుతి సినిమా లో కావాల్సినంత ఎంటర్ టైన్మెంట్ ను అందించాడు. ఏదో కారణం వల్ల థియేటర్ రిలీజ్ అయ్యి భారీ వసూళ్లను రాబట్టలేక పోయినా కూడా ఓటీటీ ద్వారా ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడం ఖాయం అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. అనుకున్నట్లుగానే ఆహా లో సినిమా ను స్ట్రీమింగ్ చేసేందుకు ఎక్కువ శాతం ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు. పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ తో రూపొందిన ఈ పక్కా కమర్షియల్ సినిమా కు యూవీ క్రియేషన్స్ వారు కూడా సహ నిర్మాతలుగా వ్యవహరించిన విషయం తెల్సిందే. వెండి తెరపై మ్యాజిక్ చేయడంలో విఫలం అయిన పక్కా కమర్షియల్ ఓటీటీ స్ట్రీమింగ్ తో సందడి చేస్తోంది. ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర తో పాటు హీరో గోపీచంద్ పాత్ర కూడా ఎంటర్ టైన్మెంట్ ను అందించింది. ఇంకా ఈ సినిమా లో సత్య రాజ్.. రావు రమేష్.. సుభలేక సుధాకర్.. సప్తగిరి ఇంకా అజయ్ ఘోష్ లు ముఖ్య పాత్రల్లో కనిపించారు. మారుతి మార్క్ ఎంటర్ టైన్మెంట్ మూవీ అయిన పక్కా కమర్షియల్ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ మొదలవ్వడంతో సోషల్ మీడియాలో సందడి మొదలయ్యింది.

## త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న రావిషింగ్ బ్యూటీ?



సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోని టాప్ హీరోయిన్లలో హన్సిక ఒకరు. అల్లు అర్జున్ దేశముదురు చిత్రంలో ఆమె తొలిసారిగా నటించింది. 50 సినిమాల్లో నటించిన ఈమె చాలా మంది స్టార్ హీరోల సరసన జోడీ కట్టింది. ఈ నటి గత కొన్నేళ్లుగా ఎక్కువ తమిళ సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఈ నటికి సంబంధించి ఓ ఆసక్తికర రూమర్ చక్కర్లు కొడుతోంది. దక్షిణాదికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడి కొడుకుతో హన్సిక త్వరలో పెళ్లి చేసుకోనుందని తమిళ మీడియాలో వార్తలు వస్తున్నాయి. నివేదికల ప్రకారం వరుడు వ్యాపారవేత్త. అలాగే, ఇరు కుటుంబాలు చాలా కాలం క్రితమే ఈ నిర్ణయం తీసుకున్నాయని, అలాగే నిశ్చితార్థానికి తేదీ కూడా ఫిక్స్ అయిందని అంటున్నారు. అయితే ఈ న్యూస్ ఇప్పుడు సినీ పరిశ్రమ లో హాట్ టాపిక్ గా మారుతోంది.

## విజయ్ దేవరకొండ కి ఫ్యాన్స్ రిక్వెస్ట్..!



అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్. ఈ చిత్రం ఈ నెల 25న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. కానీ నిర్మాతలు ఈ చిత్రాన్ని హిందీలో విస్తృతంగా ప్రమోట్ చేస్తున్నారు మరియు కలెక్షన్లు నిర్మాతలకు పెద్ద ఎత్తున సహాయపడతాయి. కానీ, విజయ్‌కి ఉన్న అభిమానులు కలత చెందుతున్నట్లు తెలుస్తోంది. అతను హైదరాబాద్‌లో మరియు ఆంధ్రాలోని నగరాల్లో సినిమాను ఎక్కువగా ప్రమోట్ చేయాలని కోరుకుంటున్నారు. ముందుగా తెలుగులోనే ఎక్కువ దృష్టి పెట్టాలని, ఆ తర్వాత ఇతర భాషల గురించి ఆలోచించమని విజయ్‌కి వ్యతిరేకంగా కొన్ని సాలిడ్ మెసేజ్‌లు పోస్ట్ అవుతున్నాయి. ఫ్యాన్స్ యొక్క రిక్వెస్ట్ ను విజయ్ దేవరకొండ ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి.


PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989